

నోరు లేని మేకల్నే బలి ఇస్తారు.
సింహాల్ని బలివ్వరు, గుర్తించుకోండి.
- డా. బిఆర్ అంబేద్కర్

REGD NO : APTEL 16144

# జన స్వరం

పవర్ అక్షరమే ఆయుధం ✍

www.Janaswaram.com

**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్నీ కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.

మా మెయిల్ ఐడి : janaswaramnews@gmail.com

మొబైల్ నెంబర్ : 9642067900

సంపుటి : 1 సంచిక : 123 ఎడిటర్ : నరేష్ సాకే వార సంచిక : ( 03 - 12 - 2022 ) పేజీలు : 11


## మీ విజయాలే జాతికి సంపద



*** అందివచ్చిన అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలి... మీకు మీరే రోల్ మోడల్ కావాలి**
*** జయాపజియాలను సమానంగా స్వీకరించండి**
*** పరాజయంలోనే జయం దాగి ఉంది**
*** ప్రతికూల పరిస్థితులే మరింత బలంగా మారుస్తాయి.**
*** ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఫర్ సి.ఎ. స్టూడెంట్స్ సమావేశంలో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ గారు**

మీకు వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకొని అభివృద్ధిపథంలో దూసుకుపోవాలని... జీవితంలో తమకు తామే ఆదర్శప్రాయులుగా ఎదగాలని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు సీఏ విద్యార్థులకు సూచించారు అపజయాలను, విజయాలను సమానంగా తీసుకోవాలని... అపజయం ఎదురైందంటే సగం విజయం సాధించినట్టేనని గుర్తుపెట్టుకోవాలని చెప్పారు. అపజయంలోనే జయం దాగి ఉందన్నారు. ధనార్జనే ధ్యేయంగా కాకుండా అందరికీ గుర్తుండిపోయే జీవితాన్ని కొనసాగించాలని పవన్ కళ్యాణ్ హైదరాబాద్‌లో ఇన్స్టిట్యూట్ ఆఫ్ చార్టర్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో హైదరాబాద్ లో ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఫర్ సి.ఎ. స్టూడెంట్స్, నిర్వహించారు. శనివారం నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా పవన్ కల్యాణ్ గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ... "భారతదేశ సమగ్రాభివృద్ధికి చార్టర్ల్ అకౌంటెంట్స్ పాత్ర కీలకమని. మీ విజయాలు జాతి పురోభివృద్ధికి దోహదం చేస్తాయి. మోతీలాల్ ఫైనాన్సియల్ సర్వీసెస్ చైర్మన్ అండ్ మేనిజింగ్ డైరెక్టర్ మోతీలాల్ ఓశ్వాల్ మాటను ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. ఒక తెలివితేటలుగల వ్యక్తి ముందుగా చేసే పని... ఒక తెలివితక్కువ మనిషి చివరిగా చేస్తాడు. తెలివితేటలు కలిగిన వ్యక్తి భవిష్యత్తును ముందే ఊహించే కక్తికలిగి ఉంటాడు. అంటారు. ఎప్పటినుంచో. నాలో ఒక సందేహం ఉండేది... ఎందుకు కొద్దిమంది మాత్రమే విజయాలను అందుకొంటున్నారు... మిగతా వారు ఎందుకు సాధించలేకపోతున్నారు అని.

*** రాజకీయాలు నా దేశం కోసం**

నేను ఎంత వరకూ విజయం సాధిందానో నాకు తెలియదు. కానీ సినిమాల్లో నటించడం నేను జీవించేందుకు... కానీ రాజకీయాలు మాత్రం నా దేశానికి... నా జాతి కోసమే. చాలా మంది నన్ను అడుగుతూ ఉంటారు మీ ఆలోచన విధానం ఎలా ఉంటుంది అని. విజయం కోసం ఎదురు చూసే వ్యక్తులు తప్పనిసరిగా కామ, క్రోధ, మదమాత్సర్యాలను అధిగమించాలి. ఇక రెండోది... మహాత్మా గాంధీ మొదలు అందరూ అదరించిన విధంగా... పని చేయకుండా వచ్చే సంపద, మనస్సాక్షి లేని సంతోషం, వ్యక్తిత్వం లేని జ్ఞానం, నీతి లేని వాణిజ్యం, మానవత్వం లేని శాస్త్ర, త్యాగం ఎరుగని: భక్తి ఎన్నటికీ విజయతీరాలకు చేర్చలేవు. కాబట్టి, ఇవే నా ప్రాధమిక ఆలోచనా సరళి, జీవన విధానం. వీటిని సాధించటం. అంత తేలిక కానప్పటికీ నేను దీన్ని సాధించేందుకు కృషి చేస్తూనే ఉంటా. సినిమా ఎప్పుడూ నేను కోరుకొంది కాదు. నా ఆలోచనలు, ఆశయాలు వేరే రీతిన ఉంటాయి. సీఏ విద్యార్థులు వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొంటూ జీవితంలో విజయాలు సాధిందాలి. మీ వ్యక్తిగత విజయాలు జాతికి సంపదగా భావించండి. నా మొదటి సినియా అపజయం తర్వాత నేనెప్పుడూ నిరుత్సాహపడలేదు. కానీ నా విజయాల గ్రాఫ్ ఏడవ సినిమా తర్వాతే పెరిగింది. మీరు దాదాపు 1.5 బిలియన్ల ప్రజలతో పోటీపడాల్సి ఉంది కాబట్టి మీ ముందుకు వచ్చిన


సమానత్వమే చెప్పిన రాజ్యాంగ నీతి 5

ఆక్వా రైతుల ఆందోళన - ఛలో అమలాపురం 7

న్యాయస్థానం సాక్షిగా పోలీసులే దొంగలుగా మారారు 8

మత్స్యకారుల శాంతియుత ధర్నాకు 365 రోజులు 9


## బధిర యువకుడు ఫణీంద్ర రూ. లక్ష విరాళం




న్యూస్ ( జనస్వరం ) : స్పందించే మనసుకు మాట అవసరం లేదు.. అర్థం చేసుకునే హృదయానికి వినికిడి అవసరం లేదు. జనసేన పార్టీ ప్రయాణం ఆ మనసుకు అర్థమైంది... జనసేన అదినేత పవన్ కళ్యాణ్ కౌలు రైతులకు చేస్తున్న సహాయం ఆ మనసును తట్టి లేపింది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం, పెదపూడి మండలం సంపర గ్రామానికి చెందిన తిబిరిశెట్టి వీర ఫణింద్ర బధిరుడు. పుట్టిన దగ్గర నుంచి ఎలాంటి ధ్వని వినిపించదు, మాట్లాడలేడు. వారిది చాలా పేద కుటుంబం, ఇంట్లోని వారంతా కూలీ పనులు చేస్తున్నారు. అయినా ఫణీంద్ర సంకల్పం చేసుకుని మరీ ఉద్యోగం చేస్తూ.. వచ్చిన డబ్బును రూపాయి, రూపాయి పొదుపు చేసి దాచాడు. అతడి మనసుని తాకిన జనసేన పార్టీ సిద్ధాంతాల కోసం ఏదైనా చేయాలని అనుకున్నాడు, పార్టీ చేపట్టిన కౌలు రైతు భరోసా యాత్రకు తన వంతు సహాయంగా దాచుకున్న సొమ్మును ఇవ్వాలని భావించాడు. జనసేన పార్టీ కోసం దాచిన రూ.లక్ష చెక్ ను ఆదివారం జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కు మంగళగిరి పార్టీ కార్యాలయంలో అందించారు. ఫణింద్ర గొప్ప మనసు పవన్ కళ్యాణ్ ను కదిలించింది.

## జేసీబీలతో ఇళ్లు కూల్చగలరు... అభిమానాన్ని కాదు



**న్యూస్ ( జనస్వరం )** : సమకాలీన రాజకీయాల్లో జనసేన పార్టీ కార్యాలయం ఆధునిక దేవాలయమని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు పేర్కొన్నారు. విలువలతో కూడిన రాజకీయాలకు, ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడానికి మనం చేస్తున్న ఈ ప్రయాణంలో భాగమైన ఈ కార్యాలయాన్ని దేవాలయంగా భావించే ఇప్పటం గ్రామస్తులను ఇక్కడకు ఆహ్వానించామని అన్నారు. ఆదివారం మంగళగిరి పార్టీ కార్యాలయంలో వై సీ పీ దాష్టీకానికి ఇళ్లు కూల్చివేతకు గురైన ఇప్పటం గ్రామస్తులకు రూ. లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించారు. అంతకు ముందు శ్రీ నాదెండ్ల మనోహర్ గారు మాట్లాడుతూ "రాజకీయాల్లో మార్పు తీసుకురావడానికి శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రయత్నిస్తుంటే... అది చూసి ఓర్వలేక కొంతమంది ఆయనపై వ్యక్తిగత విమర్శలు, అసత్య ప్రచారాలతో జనసేన పార్టీ బలాన్ని తగ్గించే ప్రయత్నం చేస్తున్నారు. ఆయనలో ఉన్న బలమైన పట్టుదలను తగ్గించడానికి ఎంతమంది ఎన్ని కుయుక్తులు పన్నినా అది సాధ్యం కాని పని. ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వమే సమస్యలు సృష్టిస్తుంటే... శ్రీ పవన్ కళ్యాణ్ గారు వాటి పరిష్కారం కోసం ముందుకొస్తున్నారు. జనసేన పార్టీ ఆవిర్భావ సభ కోసం మూడు ప్రాంతాల్లో స్థలాలు చూశాం. సంబంధిత రైతులు కూడా స్థలం ఇస్తామని ముందుకొచ్చారు. అయితే రాత్రికి రాత్రి వారిని ప్రభుత్వ యంత్రాంగం బెదిరింపులకు గురి చేయడంతో ఉదయం కల్లా ఫోన్లు స్విచాఫ్ చేసి భూములు ఇవ్వలేమని చెప్పేశారు. ఏం చేయాలో తెలియని అయోమయ స్థితిలో న్న మాకు మార్చి 6వ తేదీ

మిగతా 3 లో...

## పవన్ కళ్యాణ్ యువత కోసం వ్యవస్థలతో యుద్ధం చేస్తున్నారు



**న్యూస్ ( జనస్వరం )** : పాలకులు చేస్తోన్న దుర్మార్గాలను ప్రశ్నిస్తోన్న యువతపై కేసులు పెట్టి హింసిస్తున్న నాయకులను గద్దె దించేందుకు జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారు వ్యవస్థలతో యుద్ధం చేస్తున్నారని జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యుడు శ్రీ కొణిదెల నాగబాబు గారు స్పష్టం చేశారు. యువ నాయకులను రాష్ట్ర పరిపాలనలో భాగస్వామ్యం చెయ్యాలనే కృత నిశ్చయంతో పవన్ కళ్యాణ్ గారు తన జీవితాన్ని పణంగా పెడుతున్నారని తెలిపారు. యువతను ప్రజా ప్రతినిధులుగా తయారు చేసినప్పుడే పల్లెల నుంచి పట్టణాల వరకు వ్యవస్థలన్నీ చక్కదిద్దగలమని చెప్పారు. జన సైనికులు కేసులకు భయపడకుండా పూర్తి ఆత్మ విశ్వాసంతో పోరాటం చెయ్యాలని, జనసేన విజయం కోసం, పవన్ కళ్యాణ్ గారు ముఖ్యమంత్రిగా ధర్మబద్ధమైన పరిపాలన చూడడం కోసం మీలో ఒకడిగా.. మీతోపాటు ఒక సైనికుడిగా పని చేస్తానని అన్నారు. కుప్పం, నంద్యాల నియోజకవర్గాలలో జన సైనికులు పని చేస్తున్న విధానం ఇతర నియోజకవర్గాల వారికి స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు.

# సున్నా వడ్డీకి సున్నం - పావలా వడ్డీకి పాతర

## ఎడిటోరియల్



20 శాతం రైతులకు కూడా దక్కని ప్రయోజనం - 3 ఎకరాల రైతుకు కూడా లక్ష పైగా రుణాలిస్తున్న బ్యాంకులు - వచ్చినంత రుణం తీసుకుంటున్న రైతులు - గణనీయంగా తగ్గిన లక్ష లోపు రుణాల రైతులు

రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వాలు అనేక పథకాలు పెడుతూ ఉంటాయి. ఇలా వచ్చిన పథకాల్లో పావలా వడ్డీ, సున్నా వడ్డీ పథకాలు చేరాయి. ఈ పథకాలు కొత్తగా వచ్చినవి కావు. ఉమ్మడి రాష్ట్రంలో కూడా పావలా వడ్డీ, సున్నా వడ్డీ రాయితీ పథకాలు అమల్లో ఉన్నాయి. అయితే నిబంధనల పేరుతో బ్యాంకు రుణాలు పొందిన రైతులందరికీ ఈ పథకాలు వర్తించకుండా ఆటంకాలు సృష్టించారు. రైతులను ఆదుకోవాలనే ఉద్దేశం ఉంటే, బ్యాంకుల నుంచి ఎంత పంట రుణం తీసుకున్నా వడ్డీ రాయితీలు వర్తించేలా చేయాలి. కానీ ఈ పథకాలను ఎన్నికల్లో ఓట్లు కొల్లగొట్టే పథకాల మాదిరి మార్చారు. నిబంధనల పేరుతో కనీసం 20 శాతం మందికి కూడా వడ్డీ రాయితీ దక్కకుండా చేశారు. రైతుకు సాగు ఖర్చులు తగ్గించి వ్యవసాయం దండగ కాదు, పండగ చేసి చూపిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి, అధికారంలోకి రాగానే పావలా వడ్డీ పథకానికి పాతర వేశారు. సున్నా వడ్డీ రాయితీలను నిబంధనల పేరు చెప్పి కొంతమందికే పరిమితం చేశారు. దీంతో రైతులు వడ్డీ రాయితీలపై అంతగా ప్రయోజనం పొందలేకపోతున్నారు. *వడ్డీ రాయితీ రూ.3 వేల కోట్లు అన్నారు.... రాష్ట్రంలో 85 లక్షల మంది రైతులు ఉండగా వారిలో భూమి తాకట్టు పెట్టి రుణాలు తీసుకునే రైతులు 52 లక్షల మంది వరకూ ఉన్నారు. అయితే వారిలో 44 లక్షల మంది రైతులు లక్ష కంటే ఎక్కువ రుణాలు తీసుకుంటున్నారు. దీంతో సున్నా వడ్డీ పథకం కింద కనీసం 10 లక్షల మందికి కూడా ప్రయోజనం అందడం లేదు. ప్రస్తుతం ప్రభుత్వ లెక్కల ప్రకారమే సున్నా వడ్డీ పథకం కింద ప్రయోజనం పొందిన రైతుల సంఖ్య 8.22 లక్షలు. లక్ష నుంచి 3 లక్షల వరకు రుణాలపై గతంలో పావలా వడ్డీ ఉండేది. 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఈ పథకాన్ని ఎత్తేసింది. సున్నావడ్డీ పథకం మాత్రమే అమలులో ఉండేలా చేసింది. కేవలం లక్షలోపు రుణాలు తీసుకున్న వారికే ఈ పథకం వర్తిస్తుందంటూ ఆంక్షలు విధించడంతో 44 లక్షల మంది రైతులు సున్నా వడ్డీ రాయితీ ప్రయోజనాలు పొందలేకపోతున్నారు. ఏటా వడ్డీ రాయితీకి రూ.3 వేల కోట్లు ఇస్తామని సీఎం జగన్ రెడ్డి 2019లో అసెంబ్లీ సాక్షిగా చెప్పారు. ఆ వెంటనే పావలా వడ్డీ పథకాన్ని రద్దు చేసి, సున్నావడ్డీ రాయితీ పథకం మాత్రమే అమలులో ఉండేలా చేశారు.

రాష్ట్రంలో 85 లక్షల మంది రైతులు ఉన్నారు. వారిలో 2.5 ఎకరాలలోపు భూమి ఉన్నవారు 69 శాతం కాగా, 5 ఎకరాలలోపు వారు 75.5 లక్షలు ఉన్నారని ప్రభుత్వ గణాంకాల ద్వారా తెలుస్తోంది. వీరందరికీ ప్రయోజనం దక్కేలా పదేళ్ల కిందట రూ.లక్ష రుణాలకు సున్నా వడ్డీ ప్రకటించారు. అదే స్లాబ్ నేడు కూడా కొనసాగుతోంది. పథకం ద్వారా ఎక్కువ మంది రైతులకు ప్రయోజనం దక్కాలంటే కనీసం రూ.2 లక్షల రుణాలకు సున్నా వడ్డీ రాయితీ వర్తింపజేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. పదేళ్ల కిందటితో పోల్చుకుంటే సాగు ఖర్చులు 2 రెట్లు పెరిగాయి. బ్యాంకు రుణ పరిమితులు కూడా గణనీయంగా పెంచాయి. లక్ష లోపు పంట రుణం తీసుకునే రైతుల సంఖ్య భారీగా తగ్గింది. దీంతో సున్నా వడ్డీ రాయితీ అందకుండా పోతోంది. *ఇచ్చింది రూ.654 కోట్లే.... పంట రుణాలపై బ్యాంకులు వసూలు చేసే వడ్డీ 9 శాతం, ఏడాది లోపే రుణం తిరిగి చెల్లిస్తే 5 శాతం రాయితీ అందిస్తారు. రైతుల వాటా 4 శాతం ఉంటుంది. లక్ష లోపు రుణం తీసుకుని, ఏడాదిలోపు చెల్లిస్తే రైతుల వాటా 4 శాతం వడ్డీ ప్రభుత్వం చెల్లిస్తోంది. గతంలో లక్ష నుంచి రూ.3 లక్షల వరకు తీసుకుని ఏడాది లోపు చెల్లిస్తే పావలా వడ్డీ కింద 1 శాతం వడ్డీ రాయితీని ప్రభుత్వం ఇచ్చేది. 3 శాతం రైతులు చెల్లించేవారు. పావలా వడ్డీ పథకం రద్దు చేయడంతో ఎక్కువ మంది రైతులకు ప్రయోజనం దక్కడం లేదు. 2019 నుంచి 2022 వరకు రైతులు రూ.146261 కోట్లు పంట రుణాలు తీసుకున్నారు. సున్నా వడ్డీ పథకం కింద 4 శాతం వడ్డీ లెక్కిస్తే ప్రభుత్వం ఇప్పటి వరకు రూ.5,850 కోట్లు చెల్లించాలి. కాని ఇప్పటి వరకు ఇచ్చింది మాత్రం రూ.1834 కోట్లు మాత్రమే. వీటిల్లో గత ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలు రూ.1180 కోట్లుగా వైసీపీ ప్రభుత్వం చెబుతోంది. అంటే 2019 నుంచి 2022 వరకు రైతులు తీసుకున్న రుణాలపై సున్నా వడ్డీ రాయితీ రూ.654 కోట్లు మాత్రమే అని తేలుతోంది.

ఆంక్షలతో అందని పథకం సున్నా వడ్డీ రాయితీ దక్కాలంటే ఈ క్రాప్ తప్పనిసరిగా చేయించుకుని ఉండాలి. ఇక ఈ క్రాప్ ఏ పంటకైతే చేయించుకున్నారో అదే పంటకు బ్యాంకులో రుణాలు తీసుకోవాలి. పొలంలో ఒక పంట వేసి, ఎక్కువ రుణం వచ్చే పంటలకు బ్యాంకులో రుణాలు తీసుకుంటే సున్నా వడ్డీ రాయితీ దక్కదు. లక్షపైన రుణం తీసుకుంటే వడ్డీ రాయితీ రాదు. 80 శాతం మంది రైతులు బ్యాంకుల నుంచి లక్ష కంటే ఎక్కువ రుణాలు పొందుతున్నారు. చిన్నకారు రైతులకు కూడా బ్యాంకులు లక్షకు పైగా పంట రుణాలు అందిస్తున్నాయి. దీంతో లక్షలోపు పంట రుణం తీసుకునేవారి సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. బ్యాంకుల పంట రుణాల విషయంలో పరిమితులు ఉన్నాయి. ఏ పంటకు ఎంత రుణం అనేది ముందే ప్రకటిస్తారు. వరి సాగుకు ఎకరాకు 40 వేలు, మొక్కజొన్నకు 32 వేలు, కంది, మినుము, పెసర పంటలకు 21 వేలు, శెనగ పంటకు ఎకరాకు 24 వేల పంట రుణం లభిస్తుంది. సోయా సాగు చేసే రైతుకు ఎకరాకు 26 వేలు, వేరుశెనగ సాగుకు 28 వేలు, ఆముదం పంటకు 20 వేలు, పత్తి సాగుచేసే రైతుకు 40 వేల రూపాయలు, మిర్చి, పసుపు, ఉద్యాన పంటలకు ఎకరాకు రూ.60వేల పంట రుణాలు అందిస్తున్నారు. అంటే రైతులు 3 ఎకరాల వరి కానీ, 3 ఎకరాల పత్తి కానీ, 3 ఎకరాల మిర్చి, పసుపు ఉద్యాన పంటల్లో ఏదో ఒకటి సాగు చేస్తే వారికి లక్షపైనే పంట రుణాలను బ్యాంకులు ఇస్తున్నాయి. దీంతో సున్నా వడ్డీ రాయితీ దక్కకుండా పోతోంది.

వడ్డీ రాయితీ ప్రయోజనం అందరికీ దక్కాలంటే.... సున్నా వడ్డీ పథకం, పావలా వడ్డీ రాయితీ పథకం రెండూ రైతులకు ప్రయోజనం చేకూర్చేవే. అయితే సున్నా వడ్డీ రాయితీ పథకాన్ని కనీసం రూ.2 లక్షలకు పెంచాలి. ఇక రూ.2 లక్షలకన్నా ఎక్కువ రుణం తీసుకున్న వారికి, రూ.2 లక్షల వరకు సున్నావడ్డీ రాయితీ, ఆ తరవాత మొత్తానికి పావలా వడ్డీ వర్తించేలా చేయాలి. ఇలా చేయడం వల్ల బ్యాంకుల్లో పంట రుణాలు తీసుకున్న ప్రతి రైతుకు ప్రయోజనం దక్కుతుంది. అయితే ప్రభుత్వం పావలా వడ్డీ పథకాన్ని పూర్తిగా రద్దు చేసింది. సున్నా వడ్డీ పథకాన్ని లక్షకే పరిమితం చేయడంతో రాయితీ ప్రయోజనం పొందే రైతులు కనీసం 20 శాతం మంది కూడా ఉండటం లేదు. నిబంధనలు సడలించి సున్నా వడ్డీ రాయితీ, పావలా వడ్డీ రాయితీ పథకాలు అమలు చేస్తే రైతులందరికీ ప్రయోజనం దక్కుతుంది.

- janasena troop

# రహ'దారుణా'లు... ప్రాణహరణాలు!

ప్రభుత్వం ఘోర వైఫల్యం ''ఏ రోడ్డు చూసినా ఏమున్నది గర్వకారణం... ఏపీ రహదారులు సమస్తం ప్రమాదాల పరాయణత్వం'' అని నిరభ్యంతరంగా చెప్పవచ్చు రాష్ట్రంలో రోడ్ల దుస్థితిని గమనిస్తే. ఇదేదో సరదాగా చెప్పుకునే కవిత్వం కాదు... రక్తమోడుతున్న రోడ్ల సాక్షిగా కనిపించే దారుణమైన వాస్తవం! కేవలం పది నెలల్లో రాష్ట్రంలో జరిగిన రోడ్డు ప్రమాదాల సంఖ్య... 14,314! అంటే... నెలకు 1431! రోజుకు... 48! గంటకు... రెండు! ఇక ఈ ప్రమాదాల వల్ల ప్రాణాలు కోల్పోయిన అభాగ్యుల సంఖ్య... 5,831! అంటే... నెలకు 583 మంది! రోజుకు... 20 మంది! ఇంతేకాదు... ప్రమాదాల సంఖ్యను తీసుకున్నా... అశువులు బాసిన వారి సంఖ్య తీసుకున్నా... అవి కిందేడాదితో పోలిస్తే పెరిగాయని తెలిస్తే ఎవరి మనసైనా కలుక్కుమంటుంది! ఒక్క... వైకాపా ప్రభుత్వ నేతలకు తప్ప!! ఎందుకంటే... వారికి ఈ ప్రమాదాల గురించి కానీ, వాటికి ప్రధాన కారణాలలో ఒకటైన రోడ్ల దుస్థితి గురించి కానీ ఏమాత్రం పట్టదు! ఆ ధ్యాసే ఉంటే రాష్ట్రంలో రోడ్ల పరిస్థితి ఇంత దారుణంగా ఉండేది కాదన్నది కఠోర సత్యం! గ్రామీణ రోడ్ల నుంచి స్టేట్ హైవేల వరకు ఏ రహదారిని చూసినా గోతులతో, గొప్పులతో, గుంతలతో, కంకర రాళ్లతో, బురదతో, నీటి మడుగులతో కునారిల్లుతున్నవే కనిపిస్తాయి. గ్రామీణ ప్రాంతాలను కలిపే రోడ్లు నీటి మడుగులను తలపించడమే కాదు, వాటిలో పందులు స్వైరవిహారం చేసే దృశ్యాలు చాలా చోట్ల కనిపిస్తాయి. రాష్ట్ర వ్యాప్తంగా రోడ్లకు కనీస మరమ్మతులు సైతం చేయకపోవడంతో వాహనదారుల బాధలు వర్ణణాతీతంగా మారాయి. ఏ గొయ్యి ఎక్కడుందో, ఏ గొయ్యి ఎంత లోతుందో తెలియక వాహనదారులు వాటిలో పడి ప్రాణాలు సైతం కోల్పోతున్న దారుణాలు రాష్ట్రంలో నిత్యకృత్యమయిపోయాయి. తాజాగా రాష్ట్ర పర్యటనకు వచ్చిన మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు సైతం ఇక్కడి రహదారుల దారుణ స్థితిని గమనించి తన ప్రసంగంలో చురకలు వేశారంటే అదెంత సిగ్గుచేటో వేరే చెప్పక్కరలేదు. అయినా ఏమాత్రం చలించని తీరు వైకాపా ప్రభుత్వానిది. రాష్ట్రంలో ఆర్ అండ్ బీ స్టేట్ హైవే రోడ్లు 14,722 కిలోమీటర్ల మేరకు ఉన్నాయి. మేజర్ డిస్ట్రిక్ట్ రోడ్లు 32, 240 కిలోమీటర్లు ఉన్నాయి. ఇతర రహదారులు 6,100 కిలోమీటర్ల పరిధిలో ఉన్నాయి. వీటిలో 30,000 కిలోమీటర్ల మేరకు ఉండే రోడ్లకు కనీస నిర్వహణ సైతం లేని దౌర్భాగ్యం కనిపిస్తోంది. ఈ పరిస్థితుల్లో రాష్ట్రంలోని రహదారులకు కేవలం ఒక్క లేయర్ వేయాలన్నా కనీసం 7000 కోట్ల రూపాయలు అవసరమయ్యే పరిస్థితి ఉంది. ఆ డబ్బులన్నీ ఏమయ్యాయి? రోడ్ల దుస్థితి ఇలా ఉండగా... దేశంలో ఎక్కడా లేని విధంగా పెట్రోలుపై రోడ్ల నిర్వహణ పన్ను విధిస్తున్న విచిత్రం రాష్ట్రంలోనే కనిపిస్తుంది. లీటరు పెట్రోలుకి రూపాయి వంతున ఇలా రాష్ట్రంలోని వాహనదారుల నుంచి వసూలు చేస్తున్న మొత్తం రూ. 670 కోట్లుగా ఉంది. అలాగే రాష్ట్రంలో రోడ్ల మరమ్మతుల పేరు చెప్పి బ్యాంక్ ఆఫ్ బరోడా నుంచి ప్రభుత్వం రూ. 2100 కోట్లు రుణం తెచ్చింది. మరి ఇన్ని కోట్లు ఎటు పోతున్నాయన్నది ఎవరికీ అంతుపట్టని విషయమే. రాష్ట్రంలోని ముఖ్యమైన 8000 కిలోమీటర్ల రోడ్లకు ఏటా కనీస నిర్వహణ మరమ్మతులు చేయాలన్నా కనీసం 1500 కోట్ల రూపాయలు కేటాయించాలి. ఇక వీటికి నిర్ణీత కాల వ్యవధిలో రిపేర్లు చేయాలంటే మరో రూ.500 కోట్లు అవసరమవుతాయి. ఈ నిధుల వివరాలను బడ్జెట్ లో చూపించినప్పటికీ వాస్తవంగా ఖర్చు పెట్టడం లేదు. ఇక ప్రభుత్వం నుంచి బిల్లుల చెల్లింపుల జరగక పోవడంతో రోడ్ల మరమ్మతులకు కాంట్రాక్టర్లు ఎవరూ ముందుకు రావడం లేదు. ఇలా కాంట్రాక్టర్లకు ఏకంగా రూ.600 కోట్ల మేరకు బకాయిలు పేరుకుపోవడంతో టెండర్లు పిలిచినా కాంట్రాక్టర్లు ఎవరూ స్పందించడం లేదు. అలాగే సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు రాష్ట్రంలో రహదారి భద్రత మండలి ఏర్పడినప్పటకీ రోడ్డు ప్రమాదాల నివారణలో ఫలితం కనిపించడం లేదు. ఈ కమిటీలో పోలీసు, రవాణా, ఆర్ అండ్ బీ, ఎన్ హెచ్, వైద్య ఆరోగ్య శాఖల భాగస్వామ్యం ఉంటుంది. కేవలం రహదారి భద్రత అంశాలపై మాత్రమే ఆయా శాఖల నుంచి అధికారులను ప్రత్యేకంగా కేటాయించాలనీ, వారికి ఇతర బాధ్యతలు లేకుండా చేస్తేనే... వాళ్లు రోడ్డు ప్రమాదాల నివారణపై పూర్తి స్థాయిలో దృష్టి పెడతారని కూడా సుప్రీం కోర్టు కమిటీ సూచించినా... ఆ దిశగా జగన్ ప్రభుత్వం చర్యలు తీసుకోలేదు.

## మొదటి పేజీ తరువాయి

అధిగమించాలి. ఇక రెండోది... మహాత్మా గాంధీ మొదలు అందరూ అదరించిన విధంగా... పని చేయకుండా వచ్చే సంపద, మనస్సాక్షి లేని సంతోషం, వ్యక్తిత్వం లేని జ్ఞానం, నీతి లేని వాణిజ్యం, మానవత్వం లేని శాస్త్ర, త్యాగం ఎరుగని: భక్తి ఎన్నటికీ విజయతీరాలకు చేర్చలేవు. కాబట్టి, ఇవే నా ప్రాధమిక ఆలోచనా సరళి, జీవన విధానం. వీటిని సాధించటం. అంత తేలిక కానప్పటికీ నేను దీన్ని సాధించేందుకు కృషి చేస్తూనే ఉంటా. సినిమా ఎప్పుడూ నేను కోరుకొంది కాదు. నా ఆలోచనలు, ఆశయాలు వేరే రీతిన ఉంటాయి. సీపే విద్యార్థులు వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొంటూ జీవితంలో విజయాలు సాధిందాలి. మీ వ్యక్తిగత విజయాలు జాతికి సంపదగా భావించండి. నా మొదటి సినియా అపజయం తర్వాత నేనెప్పుడూ నిరుత్సాహపడలేదు. కానీ నా విజయాల గ్రాఫ్ ఏడవ సినిమా తర్వాతే పెరిగింది. మీరు దాదాపు 1.5 బిలియన్ల ప్రజలతో పోటీపడాల్సి ఉంది కాబట్టి మీ ముందుకు వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకొని... జీవితంలో విజయశిఖరాలను అధిరోహిందాలి.. మీరు. కలగన్న అవకాశమే రావాలని ఎదురుచూడకుండా వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకొని పురోగమించాల్సి ఉంటుంది. అపజయాలు, విజయాలు, సర్వసాధారణం. కఠిన, ప్రతికూల పరిస్థితులే మిమ్మల్ని మరింత రాటుతేలేలా చేస్తాయని మరువవద్దు. ఈ పరిస్థితులే మీకు ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొనేందుకు మిమ్మలని తయారు చేస్తాయి.

*** నేను ఓడిపోయినట్లుగా భావించలేదు**

నేను నా జీవితంలో ఆరేడేళ్లపాటు అపజయాలనే చవిచూశాను. ఆ తర్వాతే “గబ్బర్ సింగ్” సినిమా విజయం దక్కింది. దీంతోపాటు మీరు తెలుసుకోవాల్సిన ముఖ్యమైన అంశం ఏంటంటే... మీకు వచ్చిన విజయం వెనక వేల మంది కృషి ఉంటుందని మరువద్దు. వారికి మీ ధన్యవాదాలు తెలపడం మరిచిపోకూడదు. అది తల్లిదండ్రులు కావచ్చు మరెవ్వరైనా కావచ్చు. ఇది ఒక విజయం సాధించాలి అనుకొనే ప్రతీ వ్యక్తికి అవసరం. అపజయాలను, విజయాలను సమానంగా. స్వీకరించాలి. నేను రాజకీయంగా అపజయం పొందిన వ్యక్తిగానే భావిస్తాను. కానీ... ఎప్పటికీ నేను ఓడిపోయినట్టుగా భావించలేదు. ఒక అపజయంకూడా సగం విజయం అనే భావన నింపుకున్నాను. నేను కనీసం ప్రయత్నం చేశానని. అనుకొంటాను. మీ అందరికీ నా విన్నపం ఒక్కటే... అపజయం ఎదురైనా ఎన్నడూ చింతించవద్దు... అలానే ఏ దశలోనూ. ఆత్మవిశ్వాసాన్ని కోల్పోవద్దు.

*** మార్పు ఒక్క రోజులో రాదు**

నేను రాజకీయాల్లోకి రాక ముందు కామన్‌మ్యాన్ ప్రొటెక్షన్ ఫోర్స్ ప్రారంభించాను. కానీ మార్పు ఒక్క రోజులో రాదని తెలుసుకోవాలి. ప్రజలలో మార్పు తీసుకురావడం అంత సులభం కాదు. చాలామంది జనాలకు తక్షణ విజయాలు, కావాలి... ఇన్స్టెంట్ కాఫీ, ఇంస్టెంట్ నూడీల్స్ మాదిరి మార్పు సాధించాలంటే ఓపిక, సహనం ఉండాలి. ఇది సాధించాలంటే. దశాబ్దాలు పట్టవచ్చు. ప్రస్తుతం నా మిషన్ యువతను శక్తివంతులుగా తీర్చిదిద్దటమే. రాజకీయ వ్యవస్థను తిట్టుకుంటూ గడిపే బదులు, దీన్ని మార్చేందుకు ఏదో ఒక ప్రయత్నం చేయడం అవసరం.

*** భావోద్వేగాలు అదుపులో ఉంచుకోవాలి**

నేటి యువతకు బలమైన ఆలోచనలతోపాటు బలమైన దేహధారుఢ్యం కూడా అవసరమే... స్వామీ వివేకానంద చెప్పినట్టు... వంద మంది బలమైన యువకులు ఉంటే మార్పు తీసుకురావడం తేలికే... సేటి యువతరానికి విద్యతోపాటు, కండబలం కూడా అవసరమే... అందుకు మార్షల్ అర్ లో శిక్షణ పొందవచ్చు. ఇదేదో పక్కవాణ్ని కొట్టడానికి కాదు... మన బలాన్ని... భావోద్వేగాలను అదుపులో ఉంచుకోవడం కోసం ఇవి అవసరం. స్వామీ వివేకానంద, భగత్ సింగ్ లాంటి. వారిని రియల్‌హీరోలుగా భావిస్తాను. నేను ఎక్కువ అభిమానించే వ్యక్తుల్లో వనజీవి రామయ్య... ఎవరికోసమో ఎదురుచూడకుండా లక్షల మొక్కలను నాటి పర్యావరణాన్ని, మన భూమిని కాపాడేందుకు నిరంతరం కృషి చేశారు. అలాగే ఒకే వ్యక్తి. కడప జిల్లాలో అన్నమయ్య డ్యామ్ ముంపుకు గురయ్యినప్పుడు వందల మంది ప్రాణాలను కాపాడారు. ఇలాంటి. వ్యక్తులే నాకు రియల్ హీరోలు. నేను ఎల్లప్పుడూ ఆదాయం సమకూర్చుకొనే జీవితాన్ని కోరుకోను... అనుభూతితో కూడిన జీవితాన్నే కోరుకుంటాను... నేను డబ్బు కోసం అర్రులు చాచను. నన్ను ఎవరైనా విజయం సాధించే మనిషిగా ఉంటావా..? లేదా విలువలు కాపాడే వ్యక్తిగా జీవిస్తావా అంటే రెండూ కోరుకొంటా అనే చెబుతాను.

*** ఎవర్నీ గుడ్డిగా అనుసరించవద్దు**


సీపే చదువుతున్న విద్యార్తులూ... మీరు కాకపోతే ఎవరు జీవితంలో విజయం సాధిస్తారు... చెప్పండి. మీరందరూ 2 వేల సంవత్సరం తర్వాతే జన్మించి ఉంటారు... మీ పెద్దవాళ్లు మిమ్మల్ని తక్కువగా అంచనా వేసినా కానీ వారి మాటలు, తప్పు అని మీరు నిరూపించాలి. అలాగే... గుడ్డిగా ఎవరినీ అనుసరించవద్దు. మీకు మీరే రోల్ మోడల్ గా ఎదగటానికి కృషి చేయాలి. మీలో అంతర్గతంగా ఉన్న మీ టాలెంట్‌ను వెలికితీయండి. వాటిని బేరీజు వేసుకొని విజయతీరాలను, చేరాలని ఆకాంక్షిస్తున్నాను. మీ వ్యక్తిగత విజయాలే జాతికి సంపద. మీరు విజయం సాధించడం ద్వారా మీరు జాతి అభివృద్ధికి కృషి చేస్తున్నారని గుర్తుంచుకోవాలి” అని పవన్ కళ్యాణ్ గారు సీపే విద్యార్థులకు సూచించారు.

---

ఇప్పటం రైతులు వచ్చి సభకు భూములు ఇస్తామని మాట ఇచ్చారు. వాళ్లను కూడా అదే రోజు రాత్రి స్థానిక ప్రజాప్రతినిధులు, రెవెన్యూ అధికారులు సభకు భూములు ఇవ్వకూడదని బెదిరించారు. అయినా కూడా వాళ్లంతా ధైర్యంగా ముందుకు వచ్చి జనసేన ఆవిర్భావ సభకు భూములు ఇచ్చారు. వారిలో మొట్టమొదటి సంతకం పెట్టింది శ్రీ సాంబిరెడ్డి గారు. తన రెండు ఎకరాల భూమిని సభ కోసం ఇస్తున్నట్లు సంతకం పెట్టారు. ఆ తరువాత మిగతా వారు అంతా కలిసి ఇంకో నాలుగు ఎకరాల భూమిని సభ కోసం ఇచ్చారు. ఇలా మొత్తం 6 ఎకరాల 4 సెంట్ల భూమి జనసేన ఆవిర్భావ సభ కోసం ఇప్పటం గ్రామస్థులు ఇచ్చారు.

*** రూ. 50 లక్షలు ఇస్తామన్నది గ్రామాభివృద్ధికి... ప్రభుత్వానికి కాదు**

జనసేన పార్టీ ఆవిర్భావ సభకు సహకరించిన ఇప్పటం గ్రామస్తులకు కృతజ్ఞతగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు గ్రామాభివృద్ధికి రూ.50 లక్షలు ఇస్తున్నట్లు ప్రకటించారు. ఆ డబ్బుతో గ్రామంలో రోడ్లు వేద్దామా? కాలువలు కడదామా? ఆసుపత్రి నిర్మిద్దామా? లేదా వృద్ధాశ్రమం కడదామా? అనే చర్చ జరుగుతున్న సమయంలో కొంతమంది మూర్ఖులు తీర్మానం చేసి శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఇస్తామన్న రూ. 50 లక్షలు సీఆర్డీఏ, రాష్ట్ర ప్రభుత్వానికి జమ చేయాలని లెటర్ పంపించారు. ఆ మూర్ఖులకు నేను చెప్పేది ఒక్కటే... పవన్ కళ్యాణ్ గారు ఇస్తామన్నది ఇప్పటం గ్రామాభివృద్ధి కోసమే... జగన్ మోహన్ రెడ్డి గారికి కాదురా నాయనా. తాము పొలాలు ఇవ్వొద్దు అన్నా జనసేన ఆవిర్భావ సభకు స్థలాలు ఇవ్వడంతో కక్ష కట్టిన ప్రభుత్వం రోడ్డు విస్తరణ పేరుతో నోటీసులు ఇవ్వడం జరిగింది. బస్సులే తిరగని గ్రామంలో 120 అడుగుల రోడ్డు అవసరమా? ఇప్పటంలో ఇళ్ల కూల్చివేత విషయం తెలుసుకున్న శ్రీ పవన్ కళ్యాణ్ గారు రాత్రికి రాత్రే ఇక్కడికి బయలుదేరి వచ్చారు. ఇళ్లు కూలగొట్టలేదు... కేవలం ప్రహారి గోడలను మాత్రమే కూల్చామని వైసీపీ నాయకులు మాట్లాడుతున్నారు. ఇల్లు అంటే కేవలం బెడ్ రూమేనా? ప్రహారి గోడ కాదా? మెట్లు ఇంట్లో భాగం కాదా? వైసీపీ నాయకులు ఒకటే గుర్తుపెట్టుకోండి.. మీరు మాకు అండగా నిలబడిన వాళ్ల ఇళ్లు కూలగొట్టగలరేమోగానీ పవన్ కళ్యాణ్ గారితో వారికి ఉన్న అనుబంధాన్ని కూల్చలేరు. నాలుగు జేసీబీలతో గోడలను పడగొట్టగలరుగానీ అభిమానాన్ని పడగొట్టలేరు. ప్రభుత్వ దాష్టీకానికి ఇళ్లు కూల్చివేతకు గురైన బాధితులకు సాయం చేస్తామని ఎక్కడెక్కడ నుంచో జనసైనికులు, వీర మహిళలు ముందుకొస్తున్నారు... ఇది శ్రీ పవన్ కళ్యాణ్ గారు జనసైనికులందరికీ నేర్పిన సంస్కారం” అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పి.ఎ.సి. సభ్యులు పంతం నానాజీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు బోనబోయిన శ్రీనివాస యాదవ్, చిలకం మధుసూదన్ రెడ్డి, పెదపూడి విజయ్ కుమార్, పార్టీ నేతలు గాదె వెంకటేశ్వర రావు, కళ్యాణం శివ శ్రీనివాస్, చిల్లపల్లి శ్రీనివాస్, శ్రీ షేక్ రియాజ్, మనుక్రాంత్ రెడ్డి, నేరెళ్ళ సురేష్, మార్కండేయ బాబు, అమ్మిశెట్టి వాసు, విజయ శేఖర్, కిరణ్ రాయల్ తదితరులు పాల్గొన్నారు.




## నాలోస్వరం

### ప్రజాస్వామ్యంలో ఎన్నికల పాత్ర

ప్రజాస్వామ్యం అంటే ప్రజల కొరకు ప్రజల చేత ప్రజలే పరిపాలించుకొనే పద్ధతి. ప్రజలే సమస్తం, సర్వం అనే విధానం ఆచరణలోకి రావాలంటే ఒక నిర్ణీత ప్రక్రియ అమలు చేయడం ద్వారా అంటే ఎన్నికలను నిర్వహించటం ద్వారా ప్రత్యక్షంగా ప్రజాభిప్రాయం వెల్లడి చేయటం ద్వారా ప్రజల కోసం, ప్రజల చేత పరిపాలన జరుగుతుంది ఎన్నికల ప్రక్రియ ద్వారా ప్రజాప్రతినిధులను ఎన్నుకోవటమే ముఖ్య భూమిక. ఎన్నిక అనేదే కీలకం. ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులందరూ కలిసి చట్టసభలు ఏర్పడటం, చట్ట సభల్లో ప్రజా సంక్షేమం కోసం పాలన సౌలభ్యం కోసం చట్టాలు చేయడం, ఆమోదించబడిన చట్టాల అమలు ద్వారా పరిపాలన సాగడంతోనే ఎన్నికల ప్రక్రియకు సార్ధకత, ప్రజాస్వామ్యానికి ఆనవాలు గా నిలుస్తుంది అన్నీ క్రమ పద్ధతిలో జరిగితే ప్రజల ఆశలు, ఆకాంక్షలు, అభివృద్ధి, భవిష్యత్ కోసం కృషి పక్షపాతం లేకుండా పరిపాలన జరుగుతుందని విశ్వసించవచ్చు.1950 లో మన రాజ్యాంగం అమలు లోకి వచ్చిన తర్వాత అందరికీ ప్రాథమిక హక్కులు, విధులు నిర్ణయించబడి ఎన్నికలు నిర్వహించటం ద్వారా ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులదే పరిపాలన బాధ్యత అని అర్ధమవుతుంది. ఈ ప్రక్రియ గురించి 320వ అధికరణం లో స్పష్టంగా చెప్పబడింది ఎన్నికల నిర్వహణ కొరకు ఒక స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన వ్యవస్థను రూపొందించారు. భారత ఎన్నికల కమిషన్ (ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా) నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించుట లో తమ పాత్ర ను పోషించాలి. ఎన్నికలు ఎప్పుడు, ఎలా జరపాలనేది ఎన్నికల కమిషన్ బాధ్యత, ఎన్నికల కమిషన్ సూచనలు పాటిస్తూ సహకారం అందించటం ప్రభుత్వం యొక్క బాధ్యత. మన రాజ్యాంగ నిర్మాతలు ఎంతో దూరదృష్టితో ఆలోచించి రాజకీయ పార్టీల గురించి కానీ, వాటి పాత్ర గురించి కానీ రాజ్యాంగంలో ఎక్కడా ఏ విధమైన ప్రస్తావనా లేదు. ఎన్నికలు ఎలా నిర్వహించాలన్నది క్లిష్టమైన ప్రశ్న. ప్రభుత్వాన్ని నడపాలంటే పార్టీలే నడపగలవనే దృష్టితో పార్టీలు ఎన్నికల ద్వారా రంగంలోకి వచ్చి ప్రభుత్వాన్ని అధీనంలోకి తీసుకునే పరిస్థితులు కూడా ఉన్నాయి.

ఎన్నికలలో రాజకీయ పార్టీలూ, అభ్యర్థులూ ఓటు అడిగే విధానంలో మార్పు రానంతవరకూ ఎన్నికల ద్వారా మన ప్రజాస్వామ్య మనుగడ ప్రశ్నార్థకమే. ఎన్నికలు సామరస్యంగా జరిగేలా చర్యలు ఉండాలి, గెలుపు - ఓటములను సమానంగా స్వీకరించగలిగే స్నితప్రజ్ఞత నాయకుల్లో రావాలి, ఎన్నికల తర్వాత గెలిచినా, ఓడినా ఎన్నికల బరిలోనే వాటిని విడిచిపెట్టి, కలసి పని చేయగలిగే మనస్తత్వం ఉంటేనే ప్రజాస్వామ్య సంస్కృతి కి విలువ. అప్పుడే నిజమైన పాలన, సమిష్టి కృషి వల్ల అభివృద్ధి సాధ్యమవుతుంది. రాజకీయ పార్టీల తరుపున ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల్లో చేసే ప్రచారం, దాని పద్ధతి, ప్రచార సాధనాలు, టెలివిజన్ చానళ్ళు, వారు చేసే చర్చలు ఎన్నికలని కలుషితం అవటానికి ముఖ్య కారణంగా మారుతున్నాయి. ఎన్నికల సంఘం నిర్ణయించిన ఖర్చులు ఎప్పుడో లెక్కలకు అందకుండా పెరిగిపోయాయి. అభ్యర్థుల విషయంలోనే కాక ఎన్నికల్లో ఖర్చు రాను రాను పెరిగిపోయి ఎన్నికలు అంటే సామాన్యులకు అందని ద్రాక్ష లాగా ధనికులకు కల్ప వృక్షం లాగా మారిపోయి ఖర్చు పెరిగిన కొద్ది ఆ డబ్బుకోసం బయటివారిపైన ఆధారపడటం కూడా పెరిగిపోయింది. ఖర్చు పెరిగిపోయి బయటినుంచి వచ్చే డబ్బుపైన ఆధారపడటం పెరుగుతుంది అంటే ప్రజలు గెలిపించినట్లు అవుతుందా? గెలిచాం అని చెప్పుకోవటానికే కానీ ప్రజలకు సేవ చేస్తారా? ప్రజా ప్రతినిధులు ఎలా అవుతారు? ఓటుకి నోటు ఇచ్చి ప్రజాస్వామ్యానికి పునాది లాంటి ఓటు కె0హక్కు కొని ఎన్నికల్లో గెలిచిన వారు వ్యాపారం చేసినట్లే కదా, వ్యాపారి లాభం ,నష్టం చూసుకుంటాడు పెట్టిన ఖర్చుకు రెట్టింపు సంపాదించాలి అనే ధ్యాస తప్ప నోటు తీసుకొని ఓటు వేసిన ప్రజల మీద ఉండదు. నియోజకవర్గంపైన, ప్రజల సంక్షేమంపైన ప్రజాప్రతినిధుల దృష్టి తగ్గింది. దీనివల్ల ఎన్నికల ప్రచార ధోరణే మారిపోయింది. ఒకరినొకరు తిట్టుకుంటూ, శత్రువులలాగా పోరాడుకుంటూ బాధ్యతారహితంగా వ్యవహరించడంతో ఎన్నికలు అనే విధానం పూర్తిగా మారిపోయింది. విలువలు ఆటకెక్కాయి ప్రజాస్వామ్యం కాస్తా ధన స్వామ్యం గా మారిపోయింది. ఓటరూ... నీ గుర్తింపు, నీ ఉనికి, నీ హక్కు, నీ బాధ్యత అయిన ఓటు హక్కును నోటుకు బానిసను చేసావంటే భవిష్యత్తు ఉండదు. ప్రజాస్వామ్యం అనే మాట మర్చిపోవాల్సిందే.

## చిత్తూరు జిల్లా ఫుట్ బాల్ టీమ్ కి జెర్సీలు బహూకరించిన మైఫోర్స్ మహేష్

**మదనపల్లి ( జనస్వరం )** : .డిసెంబర్ 5 నుంచి విశాఖ వేదికగా ఫుట్బాల్ రాష్ట్రస్థాయి పోటీలు జరగనున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా చిత్తూరు జిల్లా నుంచి ఎన్నికైన క్రీడాకారులకు జనసేన పార్టీ నాయకులు డా. మైఫోర్స్ మహేష్ క్రీడాకారులు ఉపయోగించే దుస్తులు టీం జెర్సీలను బీటీ కాలేజ్ ఫుట్బాల్ గ్రౌండ్ నందు ఆటగాళ్లకు అందజేశారు. ఈ సందర్భంగా డా. మైఫోర్స్ మహేష్ మాట్లాడుతూ మదనపల్లి నుంచి క్రీడలైతే క్రికెట్ ఫుట్బాల్ లో భారతదేశానికి ప్రాతనిధ్యం రావాలని ప్రతి ఒక్క క్రీడాకారుడు కృషి చేయాలని అందుకు తన వంతుగా సహాయ సహకారాలు అందించడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని తెలిపారు. మైఫోర్స్ ఆధ్వర్యంలో ఎన్నో క్రికెట్ టోర్నమెంట్లు ఫుట్బాల్ టోర్నమెంట్లు నిర్వహించిన, ప్రోత్సహించిన అది జాతీయ జట్టుకి మదనపల్లి క్రీడాకారులు ప్రాతినిధ్యం వహించాలని ఆశతోనే చేస్తున్న బాధ్యత గల కార్యక్రమాన్ని తెలియజేశారు. క్రీడలను



క్రీడాకారులను ప్రోత్సహించేందుకు మైఫోర్ సంస్థ ద్వారా తను ఎప్పుడు సిద్ధంగా ఉంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ సెక్రటరీ గిరి రావు, చిత్తూరు జిల్లా ఫుట్బాల్ టీం సభ్యులు మహేంద్ర గౌడ్, ఇతర ఆటగాళ్లు పాల్గొన్నారు.

## లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి ఆధ్వర్యంలో "ఇంటింటా జనసేన" కార్యక్రమం

**అనంతపురం ( జనస్వరం )** : నియోజకవర్గంలో 5వ డివిజన్ శ్రీనివాస నగర్ నందు క్రియాశీలక సభ్యులను కలిసి వారి ఇంటికి వెళ్లి క్రియాశీలక సభ్యత్వ కిట్లు అందజేసారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారు ఏ ఆశయ సాధన కోసమైతే జనసేన పార్టీని స్థాపించారో... ఆ ఆశయాలను వివరిస్తూ ప్రజలతో మమేకమై స్థానిక సమస్యలు తెలుసుకొని జనసేన పార్టీ ఆవశ్యకతను తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి, లీగల్ సెల్ అధ్యక్షులు గుండా మురళి, శ్రీనివాస్ వెంకట్, భవాని నగర్ మంజునాథ్, వెంకటాద్రి నాయక్, నారాయణ నాయక్, హేమంత్ నాయక్, పురుషోత్తం నాయక్ , పోతురాజుల అశోక్, పబ్బిశెట్టి మంజునాథ్, ప్రవీణ్ కుమార్



మరియు జనసేన నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అనంతపురం జనసేన పార్టీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి నివాళులు

**అనంతపురం ( జనస్వరం )** : నగరంలోని స్థానిక సప్తగిరి సర్కిల్ నందు జనసేన పార్టీ కార్యాలయంలో శ్రీ మహాత్మ జ్యోతిరావు పూలే గారి 132వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన అర్బన్ ఇంచార్జ్ & జిల్లా అధ్యక్షులు టి.సి.వరుణ్. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన సమాజంలో ఉన్న దురాచారాలకు, కుల వివక్షకు వ్యతిరేకంగా 150 సంవత్సరాలకు పూర్వమే ప్రజలను కూడగట్టి పోరాడి అనేక విజయాలు సాధించిన జ్యోతిరావు పూలే దేశంలోని పీడిత వర్గాలకు స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు. ఆయన స్ఫూర్తితోనే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గారు బీసీల మరియు బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. భరత జాతి సంపదైనా జాతీయ నాయకులకు కుల, మత, వర్గాలను అంటగట్టి వేర్వేరు భావాలతో వీడదీయరాదన్నారు. బడుగు బలహీన వర్గాలు విద్యారంగంలో ప్రగతి సాధించడం వెనక పూలే గారి కృషి ఎంతో ఉన్నదని కొనియాడారు, వారి ఆత్మగౌరవం, అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేసిన మహనీయుడని సమాజంలో మార్పు కోసం పూలే గారు చేసిన త్యాగాలను గుర్తు చేసుకుంటూ వారి బాటలో నడవాలని అన్నారు. స్త్రీలకు ఆత్మస్థైర్యం కల్పించి వారి హక్కుల కోసం పోరాడి సాధికారత కల్పనకు కృషి చేశారు అని భారతదేశంలో కుల వివక్షకు



వ్యతిరేకంగా పోరాడాడు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శిలు పత్తి చంద్రశేఖర్, కుమ్మర నాగేంద్ర, జిల్లా కార్యదర్శిలు రాపా ధనంజయ్, సంజీవరాయుడు, కిరణ్, సంయుక్త కార్యదర్శులు కోన చంద్రశేఖర్, విజయ్ కుమార్, ముప్పూరి కృష్ణ, నగర ప్రధాన కార్యదర్శిలు రోల్ల భాస్కర్, మేదర వెంకటేశులు, చోటు, హుస్సేన్, ధరజ్ భాష, నగర కార్యదర్శులు విశ్వనాథ్, సంపత్, నవర సంయుక్త కార్యదర్శిలు అశోక్, నెట్టిగంటి హరీష్, ఆకుల ప్రసాద్, వెంకటకృష్ణ, మరియు నాయకులు హీద్దు, నౌషాద్, మల్లీ తదితరులు పాల్గొనడం జరిగింది.

## జ్యోతి రావ్ పూలే కి నివాళులు అర్పించిన జనసేన నాయకులు అక్కల రామ్మోహన్ రావు(గాంధీ)

**మైలవరం, (జనస్వరం)** : కృష్ణా జిల్లా మైలవరం నియోజకవర్గంలో జనసేన నాయకులు అక్కల రామ్మోహనరావు ఆధ్వర్యములో జ్యోతి రావ్ పూలే 132 వ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చేసిన కార్యక్రమాల్ని స్మరించుకుంటు పూలే చేసిన ఎన్నో మంచి పనులు, సమాజంలో ఆయన తీసుకువచ్చిన మార్పులు, బడుగు బలహీన వర్గాల జీవితాలు అభ్యున్నతి కోసం ఆయన చేసిన గొప్ప కార్యక్రమాలను జనసేన మైలవరం నియోజకవర్గ అధికార ప్రతినిధి అక్కల రామ్మోహనరావు కార్యక్రమంలో పాల్గొన్న వారికి వివరించి ఆయనని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు చింత లక్ష్మి, సామల సుజాత,యతిరాజుల ప్రవీణ్, రామిశెట్టి ప్రవీణ్, అశోక్ బాబీ, రాగల నాని, వెంకట్, సురేశ్, ఆంజనేయులు, చరణ్, శ్రీనివాస్, వీర మహిళలు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.




## చిరంజీవి యువత ఆధ్వర్యంలో అల్పాహార వితరణ





**తాడిపత్రి ( జనస్వరం )** : కులాలను కలిపే ఆలోచన విధానం ఆచరించిన తాడిపత్రి జనసైనికులు. తాడిపత్రి నుండి శ్రీశైలంకు పాదయాత్రగా వెళ్తున్న 400 మందికి శివ స్వాములకు ఆటో ప్రసాద్ ఆధ్వర్యంలో అల్పాహారం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాడిపత్రి పట్టణ చిరంజీవి యువత కమిటీ మరియు జనసేన పార్టీ పట్టణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో బుక్కపట్నం ఇమాంవలి, కె.రబ్బానీ JSP, అచ్చుకట్ల. అల్తాఫ్, షేక్.సాధక్, జాఫర్ సాదిక్, షేక్ష, దేవర.అంజి, తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన కుటుంబానికి ఆరిక చేయూత



**అనపర్తి ( జనస్వరం )** : పెదపూడి మండలం.. గొల్లల మామిడాడ గ్రామంలో అంబేద్కర్ కాలనీ ఎస్సీ పేటలో జరిగిన అగ్ని ప్రమాదంలో 7వ నెల గర్భిణి స్త్రీ మరియు 70సం. వృద్ధురాలి మరియు కుటుంబం ఒక చిన్న గుడిసెలో అగ్నిప్రమాదంలో చిక్కుకున్నారు. దురదృష్టవశాత్తు వృద్ధురాలు మరణించి పూర్తిగా మంటల్లో కాలిపోవడం జరిగింది. పూర్తిగా దగ్ధం అయిన ఇల్లు కట్టుబట్టలో మాత్రమే మిగిలి వున్న ఆ కుటుంబానికి విషయం తెలుసుకున్న జనసేన పార్టీ అనపర్తి నియోజకవర్గం ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాసరావుకు తెలియజేశారు. ఆయన ఆదేశాలు మేరకు వారిని వెను వెంటనే పరామర్శించి అనపర్తి నియోజకవర్గం జనసేన నాయకులు రావడ నాగు 10వేల రూపాయలు తక్షణ సాయం చేయడం జరిగింది. మరోమారు జనసైనికులు 10,000 రూపాయిలు సమకూర్చి ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాసరావు గారి చేతులమీదుగా భాదిత కుటుంబానికి అందచేసారు.. ఈ కార్యక్రమంలో ఆర్.నాగు, కళ్యాణ్, అశోక్, అరుణ్ కుమార్, సుంకర బుజ్జి, సోమశేఖర్ & జన సైనికులు పాల్గొన్నారు.

## సింగరాయకొండ మండలంలో అధికారుల అండతో అక్రమ మైనింగ్

**సింగరాయకొండ, (జనస్వరం)** : ప్రకాశం జిల్లా, కొండేపి నియోజకవర్గం, సింగరాయకొండ మండలంలో శానంపూడి గ్రామములోని పెద్ద దరవు దగ్గర వైసీపీ ప్రభుత్వ అధికారుల అండదండలతో అక్రమ మైనింగ్ జరుగుతోంది. ఈ విషయం తెలుసుకున్న సింగరాయకొండ జనసేన పార్టీ మండల అధ్యక్షుడు ఐనాబత్తిన రాజేష్ అధ్వర్యంలో ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం నాయకులతో కలిసి విజిలెన్స్ అధికారులకు పిర్యాదు చేయగా వెంటనే స్పందించిన విజిలెన్స్ అధికారులు వాహనాలను సీజ్ చేసి వాళ్ళని పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రౌండ్ లెవెల్ ప్రోగ్రామర్ కేశవరావు అలాగే MRPS నాయకులు కోటి, జనసైనికులు పాల్గొన్నారు.



## మండపేట నియోజకవర్గం గ్రామాలను రుడాలో కలపడం దారుణం : వేగుళ్ల లీలాకృష్ణ

మండపేట ( జనస్వరం ) : మండపేట నియోజకవర్గానికి సంబంధించి 43 గ్రామాలను రాజమండ్రి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (రుడా) లో కలపడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఇది చాలా దారుణమని మండపేట నియోజకవర్గ జనసేనపార్టీ ఇంచార్జ్ వేగుళ్ళ లీలాకృష్ణ గారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వేగుళ్ళ లీలాకృష్ణ చేసిన మీడియా సందేశంలో ఆయన మాట్లాడుతూ మండపేట నియోజకవర్గంలో 43 గ్రామాల పంచాయతీలను రుడాలో కలపడానికి పంచాయతీ తీర్మానం చేసి ఇవ్వాలని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ఆదేశాలు ఇవ్వడం చాలా దారుణం అన్నారు.



రుడాలో ఈ గ్రామాలను కలపడం వలన సామాన్యుడు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుందని అన్నారు. చిన్న ఇల్లు కట్టుకోవాలంటే రుడా అనుమతి తీసుకోవాలని, సామాన్యుడికి తొందరగా అయ్యే పని కాదని అన్నారు. చిన్న పర్మిషన్ కావాలన్నా దాదాపు సంవత్సరం పట్టే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. మండపేట నియోజకవర్గాన్ని రాజమండ్రిలో కలపడానికి అభ్యంతరం వ్యక్తం చేసిన ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ఏ విధంగా ఈ నియోజకవర్గాన్ని రుడాలో కలపడానికి ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. ఇదంతా సామాన్యుడిని ఇబ్బంది పెట్టి, తన ఆఫీస్ కి రావాలని, గ్రామ పంచాయతీ ఎవ్వరికి కూడా అధికారం వుండకూడదని ఉద్దేశంతో ఈ దుర్మార్గమైన ఆలోచనకు వాడి కట్టారని చెప్పారు. అన్ని రాజకీయ పార్టీలు కలిసి ఈ దుర్మార్గపు చర్యను అడ్డుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. అవసరమైతే దీనిని అడ్డుకోవడానికి అన్ని గ్రామ పంచాయితీలు వ్యతిరేకంగా తీర్మానం చేయాలని ఆయన కోరారు.

## నిర్లక్ష్యంగా చేస్తున్న పనిని నిలుపుదల చేయాలని హెచ్చరించిన రామ్మోహన్

**న్యూస్ ( జనస్వరం )** : ఆముదాలవలస నుండి పురుషోత్తపురం ప్రధాన రహదారి నిర్మాణాలలో భాగంగా రోడ్డుకి ఇరువైపులా గ్రావెల్ తో బెరము వేయాల్సి ఉండగా కాంట్రాక్టర్లు మట్టితో కూడిన పెద్ద పెద్ద బండరాళ్లతో వేయడం జరుగుతుంది. పనులను పరిశీలించిన జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పేడాడ రామ్మోహన్రావు పనులు నిలుపుదల చేయాలని అలాగే గ్రావెల్ తో మాత్రమే కొనసాగించాలని డిమాండ్ చేశారు. అనంతరం సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా సంభాషించి, పనుల్లో నిర్లక్ష్యం వహించొద్దని హెచ్చరించారు.



## సమానత్వమే రాజ్యాంగం చెప్పిన నీతి

పిఠాపురం, (జనస్వరం) : కులమతాలకు అతీతంగా పి.వి రావు మాల మహానాడు ఆధ్వర్యంలో మాలల ఆత్మీయ కలయిక వనభోజనాలు కార్యక్రమం స్థానిక విరవాడ రోడ్డు జోగ వారి తోటలో నిర్వహించడం జరిగింది. పరిసర ప్రాంత మాల సంఘాల ప్రతినిధులు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొనడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిదిగా జనసేన పార్టీ పిఠాపురం నియోజకవర్గ ఇంచార్జి మాకినీడి శేషకుమారి పాల్గొనగా మాలమహానాడు సభ్యులు మాకినీడి శేషకుమారిని సాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాకినీడి మాట్లాడుతూ పి.వి రావు మాలమహానాడు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో నన్ను ఇంతగా గౌరవం చూపిన మహానాడు టీమ్ కి ధన్యవాదాలు తెయజేస్తున్నాని ఈ వాతవరణం చూస్తుంటే మాలల ఉప్పెన ఉగ్రుతలు కేరింతలు కనబడుతున్నాయని ఉత్సాహంగా ప్రసంగించారు. ఇంకా ఆమె మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రకారం సమానత్వాన్ని పాటుపడుతూన్న మాల సోదరులకు అభినందనలు తెయజేస్తున్నామని ప్రతీ ఒక్కరం అంబేద్కర్ ఆశయా సాధనకై పాటు పడాలని అన్నారు. అంబేద్కర్ కొందరివాడు కాదు అందరివాడు అనే భావంతో మెలగాలన్నాది నా ఆకాంక్ష అని అన్నారు. నన్ను ఈ కార్యక్రమునకు ఆహ్వానించినందుకు మాల సోదర, సోదరిమనులకు జైభీములుతో కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు గుమ్మపు వరప్రసాద్, టౌన్ ప్రెసిడెంట్ వెలంగి వెంకటేష్, టౌన్ వైస్ ప్రెసిడెంట్ మైనాబత్తుల చిన్న, జాయింట్ సెక్రటరీ శికోలు రాజశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొంగు నూకరాజు, జిల్లా అధ్యక్షుడు బత్తిన సమ్యూల్, గొల్లప్రోలు మండల అధ్యక్షుడు అమరది వల్లి రామకృష్ణ, బుర్రా సూర్యప్రకాష్, మేళం బాబి, యండ్రపు శ్రీనివాస్, కసిరెడ్డి నాగేశ్వరావు, జనసైనికులు, తదితరులు పాల్గొన్నారు.



## అర్బన్ బ్యాంక్స్ డైరెక్టర్ గా ఎన్నికైన రొళ్ళ భాస్కర్ కి జనసేన పార్టీ ఆధ్వర్యములో సన్మానము

అనంతపురం, (జనస్వరం) : అనంతపురం జనసేనపార్టీ కార్యాలయంలో అర్బన్ ఇంచార్జ్ & జిల్లా అధ్యక్షులు టి.సి.వరుణ్ ఆధ్వర్యములో అర్బన్ బ్యాంక్స్ డైరెక్టర్ గా ఎన్నికైన రొళ్ళ భాస్కర్ కి సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా టిసి వరుణ్ మాట్లాడుతూ అనంతపురం అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ గా 1615 ఓట్ల మెజార్టీతో గెలుపొందిన జనసేనపార్టీ నగర ప్రధాన కార్యదర్శి రొళ్ళ భాస్కర్ గారి విజయం ఎంతో ఉత్సాహాన్ని నింపిందని పేర్కొన్నారు. అనంతరం అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా రొళ్ళ భాస్కర్ మాట్లాడుతూ తన విజయానికి సహకరించిన పేరుపేరునా ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు, నగర్ కమిటీ సభ్యులు, నాయకులు, జనసైనికులు పాల్గొనడం జరిగింది.



## 2024 లో జనసేన జెండా ఎగరవేద్దాం : పెండ్యాల శ్రీలత

**అనంతపురం ( జనస్వరం )** : జనసేనపార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రిని చేసే దిశగా ప్రతి ఒక్కరూ పని చేయాలని రాయలసీమ మహిళా విభాగం ప్రాంతీయ కమిటీ సభ్యురాలు పెండ్యాల శ్రీలత కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం జనసేనపార్టీ ఆధ్వర్యంలో నగరంలోని జనసేనపార్టీ జిల్లా మహిళా కార్యాలయంలో జనసేన పార్టీ తరుపున పోటీ చేసి టౌన్ బ్యాంక్ డైరెక్టర్ గా ఘనవిజయం సాధించిన నగర ప్రధాన కార్యదర్శి రోళ్ల భాస్కర్ కి సన్మానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జనసేనపార్టీ కార్యక్రమాల నిర్వహణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్, లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు మురళి, జిల్లా ఉపాధ్యక్షులు జయరామిరెడ్డి, కార్యదర్శి సంజీవరాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా సభాధ్యక్షులు పెండ్యాల శ్రీలత మాట్లాడుతూ జనసేనపార్టీ నాయకులు రోళ్ల భాస్కర్ టౌన్ బ్యాంక్ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో విజయం సాధించడం హర్షనీయమని ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్త ఇదే స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికల్లో జనసేన అధ్యక్షులుపవన్ కళ్యాణ్ ని ముఖ్యమంత్రి చేసే దిశగా ప్రతి ఒక్క నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. అనంతరం టౌన్ బ్యాంక్ డైరెక్టర్ గా నూతనంగా ఎన్నికైన రోళ్ల భాస్కర్ గారికి వారు ఘనంగా సత్కరించారు.



## ఆత్మకూరు నియోజవర్గంలో 28వరోజు 'పవనన్న ప్రజాబాట'

**ఆత్మకూరు, (జనస్వరం)** : జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ని ముఖ్యమంత్రి చేయాలన్న దృఢ సంకల్పంతో, ప్రజల ఆశీర్వాదంతో కొనసాగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం, 28వ రోజుకు చేరుకుంది. పవనన్న ప్రజాబాట కార్యక్రమంలో భాగంగా, ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని, లక్ష్మణరావు పల్లి, బంగ్లా సెంటర్, ఎస్.టీ కాలనీలలో పర్యటించి అక్కడి ప్రజల ఇబ్బందులను తెలుసుకొని జనసేన పార్టీ తరపున తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆత్మకూరు నియోజకవర్గ ఇంచార్జి నలిశెట్టి శ్రీధర్ భరోసా ఇవ్వడం జరిగింది. మున్సిపల్ పరిధిలో అనేక సమస్యలు ఉన్నాయని, ముఖ్యంగా బంగ్లా సెంటర్ వెనుక వైపున ఇళ్ల మధ్యన పాముల సంచారం ఎక్కువగా ఉందని, వీధి దీపాల వంటి కనీస సౌకర్యాలకు కూడా నోచుకోలేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఈ సందర్భంగా శ్రీధర్ తెలిపారు. సకల సౌకర్యాలతో, ఆత్మకూరు మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలంటే ప్రజలందరూ జనసేనపార్టీకి ఓటు వేసి పవన్ కళ్యాణ్ ని ముఖ్యమంత్రి చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు జనసేనపార్టీ నాయకులు వంశీ, చంద్ర, నాగరాజు, భాను, గణేష్, హజరత్, తదితరులు పాల్గొన్నారు.



## మదనపల్లిని '' జనగణమన జిల్లా ''గా ప్రకటించాలని జనసేన నాయకుల డిమాండ్

మదనపల్లి ( జనస్వరం ) : గత కొద్ది నెలలుగా మదనపల్లిని జిల్లా చేయాలని మదనపల్లి, పడమర నియోజకవర్గాల ప్రజలు కోరిక. నవంబర్ 30 న ముఖ్యమంత్రి జగన్ మదనపల్లి పర్యటనలో భాగంగా విచ్చేస్తున్న సందర్భంగా స్వాగతం పలుకుతూ ముఖ్యమంత్రి మదనపల్లి జిల్లా ఆకాంక్ష తెలియజేసేలా అందరూ ఇంటి పైన నల్ల జెండాల ప్రదర్శించాలని కోరారు. ముఖ్యమంత్రి గారు ప్రమాణ స్వీకారం చేసినపటినుండి మదనపల్లిలో జిల్లా ఆకాంక్ష తెలియజేయడానికి 2019 నుండి మదనపల్లిలో మొట్ట మొదటిగా లక్ష సంతకాల సేకరణ అలాగే, లక్ష పోస్టు కార్డుల ఉద్యమం జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. తమ ఆకాంక్షను గౌరవించి జనగణమన రూపొందించిన మదనపల్లి ని "జనగణమన జిల్లా" గా ప్రకటించాలని "జనగణమన జిల్లా"గా మదనపల్లిని ప్రకటించి జాతీయ గీతని గౌరవించాలని సీఎం జగన్ రెడ్డికి జనసేన పార్టీ నాయకులు డా. మైఫోర్స్ మహేష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు అమర నారాయణ, మల్లిక, రూప, శోభ, నరేష్, ఆయాజ్, నాగేంద్ర, సోను, హర్ష తదితరులు పాల్గొనారు.



## ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల రూపకల్పనలో ప్రభుత్వం మరియు విద్యాశాఖ అధికారులు విఫలం

**గుంతకల్ ( జనస్వరం ) :** గుత్తి మండలం చెర్లోపల్లి ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో సుమారు 700 మందికి పైగా విద్యార్థులు ఉంటున్నారు. వీరు సోమవారం రాత్రి తమ గదిలో పడుకున్న తర్వాత 9, 10 తరగతులకు చెందిన 11 మంది విద్యార్థులను ఎలుకలు కొరికి గాయపరిచాయి. ఈ సంఘటన తెలుసుకున్న జనసేన పార్టీ అంతపురం జిల్లా కార్యదర్శి వాసగిరి మణికంఠ మరియు గుత్తి మండల జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఎలుకల దాడికి సంబంధించిన వివరాలు తెలుసుకునేందుకు గురుకుల పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా వాసగిరి మణికంఠ మాట్లాడుతూ పాఠశాలలో మౌలిక వసతులు సరిగా లేకపోవడం వల్లనే విద్యార్థులపై ఎలుకలు దాడి చేశాయని, కనీస వసతులైన బాత్రూంలు, డార్మెంటరీలు, పాఠశాల పరిసర ప్రాంతాల్లో శుభ్రత పాటించకపోవడం వలనే ఈ దుస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా డార్మెంటరీలో అపరిశుభ్రత తాండవం చేస్తుంది ఈ కారణంగా ఎలుకలు తరచూ కరుస్తున్న ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు, విద్యార్థులు ఎలుకలు కొరికిన గాట్లను చూపించి బాధపడుతున్నారు. గదుల్లో ఎలుకలు సంచరిస్తుంటే ఆహారం, నీరు కలుషితమై విద్యార్థులు అనారోగ్యానికి గురైతే ఎవరిది బాధ్యత.? కనీసం స్కూల్ కి ఏఎన్ఎం కూడా అందుబాటులో లేదు,



గౌరవ ముఖ్యమంత్రిగారేమో నాడు – నేడు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో ఎంతో సుందరీకరించాము, ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ స్కూల్ లకు దీటుగా ఉన్నాయని గొప్పలు చెబుతున్నారు, కానీ ఇక్కడ అలాంటి ఆనవాళ్ళు ఏమీ కనబడడం లేదు, తక్షణం ప్రజా ప్రతినిధులు, విద్యాశాఖ ఉన్నతాధికారులు ఈ ఘటనపై దృష్టి పెట్టి భవిష్యత్తులో ఇలాంటివి పురావృతం కాకుండా నివారణ చర్యలు తొందరగా తీసుకోవాలని జనసేన పార్టీ తరఫున డిమాండ్ చేశారు. లేని పక్షాన జనసేన పార్టీ పెద్ద ఎత్తున పోరాటం చేస్తుందని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో గుత్తి జనసేన పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు చిన్న వెంకటేశులు, పాటిల్ సురేష్, వెంకటపతి, దుర్గ, జయరాజ్, చిరంజీవితో అధ్యక్షుడు పాండు కుమార్, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరం బీఎస్పీ పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు మేకల బాలకృష్ణ జనసేనపార్టీలోకి చేరిక



**ధర్మవరం ( జనస్వరం ) :** రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి సమక్షంలో గతంలో బీఎస్పీ పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు, ప్రముఖ దళిత నాయకుడు మేకల బాలకృష్ణ బీఎస్పీ పార్టీకి రాజీనామా చేశారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలకు ఆకర్షితులై ఆయనతో పాటు పలు కుటుంబాలు జనసేన పార్టీలోకి చేరడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర నుండి ర్యాలీగా వస్తున్న క్రమంలో అధికార పార్టీ ప్రోత్బలంతో ర్యాలీగా వెళ్ళనివ్వకుండా, డ్రమ్స్ కొట్టనివ్వకుండా దళితున్ని పోలీసులు అడ్డుకోవడం జరిగింది. ఈ విషయంపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ దళిత బిడ్డ మేకల బాలకృష్ణ ను అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి డ్రమ్స్ తో వస్తూ ఉంటే ఈ వైసీపీ పార్టీ వాళ్లు పోలీసులతో అడ్డుకోవడం హేయమైన చర్యని ఈ పరిపాలనలో దౌర్జన్యాలు, రౌడీ ఇజాలు, దోపిడీలతో ఏ ఒక్కరికి స్వేచ్ఛలేదని అలాగే ప్రజా కార్యక్రమాలు వదిలేసి ప్రతిపక్షాలు చేస్తున్న కార్యక్రమాల మీద దృష్టి పెట్టి వారికి ఆటంకాలు కలిగిస్తున్నారని ఎల్లకాలం వీళ్లే అధికారంలో ఉండరని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పిఠాపురం జనసేన వైపు చూస్తుంది : మాకినీడి శేషుకుమారి



**పిఠాపురం ( జనస్వరం ) :** పిఠాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ మాకినీడి శేషుకుమారి 24వ వార్డు కత్తులగూడెంలో ఆమె పర్యటించి, స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జనసేనకు పిఠాపురంలోనే గాక రాష్ట్ర మొత్తం విశేష స్పందన లభిస్తుందని ఆన్నారు. రాష్ట్రంలో ప్రస్తుత ప్రభుత్వంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని మూడున్నర సంవత్సరాలు పైగా ఈ ఇబ్బందులు అనుభవించిన ప్రజలు ప్రత్యామ్నాయంగా జనసేన చూస్తున్నారని ఇది జనసేన గెలుపుకు శుభ సూచకమని ఆమె అన్నారు. ప్రతి ఇంటికి సొంత అడపడుచుగా కష్ట సుఖలలో తోడు ఉంట అని స్థానిక ప్రజలకు భరోసానిచ్చారు. ఈ కార్యక్రమానికి సహకరించిన జనసేన నాయకులకు, ప్రజలకు ఆమె ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మొగలి అప్పారావు, పుణ్యమంతుల మూర్తి, బుర్రా సూర్య ప్రకాష్, కాళ్ల రాజు, దేశి రెడ్డి సతీష్, సుబ్రమణ్యం, వినయ్, జనసైనికులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మదనపల్లెను జిల్లాగా ప్రకటించాలని జనసేన నాయకుల డిమాండ్

**మదనపల్లి ( జనస్వరం ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి గారు మదనపల్లె ను జిల్లాగా ప్రకటించాలని ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు మదనపల్లి జనసేన నాయకులు డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ జగన్మోహనరెడ్డి గారు ఇంకా తాను ప్రతిపక్ష నాయకుడిననే భావనలో వుండటం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చేటు చేస్తోందని దారం అనిత తీవ్రంగా విమర్శించారు. తాను ముఖ్యమంత్రిననే స్పృహలోకి ఇప్పటికైనా ఆయన రావాలన్నారు. ఆయన ప్రతిపక్ష నాయకునిగా వున్నప్పుడు ఎన్నికల ప్రచార నిమిత్తం మదనపల్లి కు విచ్చేసి వేలాది మంది సమక్షంలో ఇచ్చిన హామీలను చేశారు. మదనపల్లెలో టొమాటో ప్రాసిసింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తానని చెప్పడం, 3000 కోట్ల రూపాయలతో రైతులకు స్థిర నిధి ఏర్పాటు చేస్తానని చెప్పడం, ఇస్లామిక్ బాంక్ ద్వారా ముస్లిములకు రుణాలు అంశాలను గుర్తు చేశారు. అదేవిధంగా చాలాకాలంగా మదనపల్లికి సంబంధించిన డిమాండ్లలో భాగంగా మదనపల్లె నీటికొరత దృష్టిలో పెట్టుకుని కోట్లాది రూపాయలతో ఏర్పాటుచేసిన సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ అసంపూర్తిగా ఉండడాన్ని పూర్తి చేయాలని, మదనపల్లెలో మెడికల్ కాలేజీ శంకుస్థాపన అయితే జరిగింది కానీ ఏమాత్రం పనులు ప్రారంభం కాని నేపథ్యంలో త్వరగా పనులు



ప్రారంభించాలని కోరారు. మదనపల్లి నియోజకవర్గ అభివృద్ధి చెందాలంటే మేం చెప్పిన డిమాండ్లన్నీ నెరవేరాలంటే ఉన్న ఒకే ఒక మార్గం మదనపల్లి జిల్లాగా ప్రకటించాలి. కావున ముఖ్యమంత్రి గారి నేటి పర్యటనలో మదనపల్లిని జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాగేశ్, శంకర్, వేణుగోపాల్, వెంకటేష్, దారం హరి తదితరులు పాల్గొన్నారు.

## కనీస సౌకర్యాలకు కూడా నోచుకోలేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేసిన నలిశెట్టి శ్రీధర్



**ఆత్మకూరు ( జనస్వరం ) :** పవన్ కళ్యాణ్ గారిని ముఖ్యమంత్రి చేయాలన్న దృఢ సంకల్పంతో, ప్రజల ఆశీర్వాదంతో కొనసాగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం 29వ రోజుకు చేరుకుంది. పవనన్న ప్రజాబాట కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని ఉలవదిబ్బ, సోమశిల రోడ్డు ప్రాంతాలలో పర్యటించి అక్కడి ప్రజల ఇబ్బందులను తెలుసుకొని జనసేన పార్టీ తరఫున తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆత్మకూరు నియోజకవర్గ ఇన్చార్జ్ నలిశెట్టి శ్రీధర్ భరోసా ఇవ్వడం జరిగింది. మున్సిపల్ పరిధిలో అనేక సమస్యలు ఉన్నాయని, ముఖ్యంగా ఉలవదిబ్బ ప్రాంతంలో డ్రైనేజీ సౌకర్యం, వీధి దీపాల వంటి కనీస సౌకర్యాలకు కూడా నోచుకోలేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఈ సందర్భంగా శ్రీధర్ తెలిపారు. సకల సౌకర్యాలతో, ఆత్మకూరు మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలంటే ప్రజలందరూ జనసేన పార్టీకి ఓటు వేసి పవన్ కళ్యాణ్ గారిని ముఖ్యమంత్రి చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు జనసేన పార్టీ నాయకులు చంద్ర, నాగరాజు, తిరుమల, అనిల్, హరిబాబు, హజరత్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డిపై ఫైర్ అయిన బైరపోగు సాంబశివుడు

**మహబూబ్ నగర్ ( జనస్వరం ) :** జనసేన పార్టీ అధ్యక్షుల పవన్ కళ్యాణ్ గారు చేసినటువంటి వ్యాఖ్యలను వక్రీకరించి నిజానికి పవన్ కళ్యాణ్ గారు తెలంగాణలో భూస్వాములు పెత్తందారుల మధ్య నలిగిపోయిన తెలంగాణ సమాజం ఆ కాలంలో ఓరి బియ్యం దొరికేవి కావని, బడుగు బలహీన వర్గాలకు సంబంధించిన కుటుంబాలు నిజానికి ఓరి బియ్యం దూరంగా ఉన్నది నిజమేనని అలాగే తెలంగాణలో వ్యవసాయం పండించడం రైతులకు రాదని పండించే విధానం రైతులకి ఇక్కడ తెలంగాణ ప్రజలకు తెలియదని పవన్ కళ్యాణ్ ఎక్కడ కూడా వ్యాఖ్యానించలేదు. నిజానికి అప్పుడు తెలంగాణలో కూలీలు రైతు కూలీలు పేద వర్గాలకు జరిగిన అన్యాయం గురించి మాత్రమే వ్యాఖ్యానించారు. తెలంగాణలో 2002 సంవత్సరానికి ముందు ప్రజా యుద్ధ నౌక గద్దర్ గారు అజ్ఞాతవాసంలో ఉన్న సమయంలో తెలంగాణలోని మారుమూల ప్రాంతాలకు వెళితే గద్దర్ గారితో ఒక మహిళ ఆ విషయం అన్నారు. పవన్ కళ్యాణ్ తో ఓ సందర్భంలో కలిసినప్పుడు అన్నారు అని అదే విషయాన్ని పవన్ కళ్యాణ్ మొన్న ప్రస్తావించారు. ఆ విషయాన్ని తెలుసుకోకుండా వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి అతి ఉత్సాహంతో మాట్లాడడం సరైన విషయం కాదు తెలంగాణ వ్యాప్తంగా రైతుల సమస్యలు అనేకంగా ఉన్న పట్టించుకోకుండా, రైతుల పక్షాన నిలబడి వాళ్ల



సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లే క్రమంలో మంత్రిగారు పూర్తిగా విఫలం అయ్యారు. రైతు పక్షపాతి అయినటువంటి పవన్ కళ్యాణ్ గారిని మూర్ఖుడు అని మాట్లాడడం మూర్ఖపు మంత్రికి నైతిక అర్హత లేనటువంటి విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారు. మంత్రి నిరంజన్ రెడ్డి గారు చేసినందుకు తీవ్రంగా ఖండిస్తున్నట్లు జనసేన పార్టీ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా నాయకులు బైరపోగు సాంబశివుడు గారు ప్రకటనలో తెలిపారు. అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారికి వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తక్షణమే క్షమాపణ చెప్పాల్సిందిగా డిమాండ్ చేశారు.

## ఉంగుటూరు నియోజవర్గ జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఆక్వా రైతన్నల ఆక్రందన




**ఉంగుటూరు ( జనస్వరం )** : ప్రభుత్వం తక్షణమే కళ్ళు తెరిచి ఆక్వారైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ జనసేన పార్టీ ఉంగుటూరు నియోజవర్గం ఇంచార్జ్ ధర్మరాజు గారి ఆధ్వర్యంలో గురువారం గణపవరం గ్రామంలో పోలీస్ దిమ్మ దగ్గర నుండి ర్యాలీగా వెళ్లి ఎంఆర్ఓ గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఉభయ పశ్చిమ గోదావరి జిల్లాలో ఆక్వా రైతులు కష్టపడి పండించిన పంటను గిట్టుబాటు ధరకు కొనేవారు లేక తీవ్రంగా నష్టపోతున్నారు. పండిన పంటను అమ్ముకోవాలంటే దళారీల చుట్టు ప్రదక్షణ చేయవలసి వస్తుంది. మరో పక్క వాతావరణం అనుకులంగా లేకుండా వైరస్ ప్రభావంతో రైతులు నష్టాలకు గురవుతున్నారు. మేతల ధరలు ఒకపక్క పెరుగుతుంటే నాణ్యమైన సీడ్ లభించక నానా ఇబ్బందులు పడుతున్నారు పండిన పంటను ఎవరు కొనుగోలు చేయక పంటను కాపాడుకోలేక తక్కువ ధరకు దళారీలకు అమ్ముకోవలిసి వస్తుంది. విద్యుత్ సబ్సిడీ ఇస్తామని ప్రకటించిన అమలు కావడం లేదు. సాగులో వున్న చేరువులన్నీటిని ఆక్వాజోన్ పరిధిలోకి తీసుకువచ్చి ప్రభుత్వ సబ్సిడీలు వచ్చేలా పంట సాగు చేసుకునే విధంగా వీలు కల్పించవలిసిందిగా జనసేన పార్టీ తరుపున కోరుతున్నామని అన్నారు. ఆక్వా రైతులకు అండగా అధికారులు కృషిచేయాలని కోరుతూ ఆక్వా రైతన్నల కోసం.

- ఆక్వా సాగు రొయ్యకు గిట్టుబాటు ధర వచ్చేలా చూడాలి
- విద్యుత్ సబ్సిడీ 1.50రూ లకే ఆక్వారైతులందరికీ సబ్సిడీ ఇవ్వాలి
- నాణ్యమైన సీడ్ లభించేలా చూడాలి.
- నాణ్యమైన మందులు రైతులకు అందేలా చూడాలి
- ప్రభుత్వం కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేసి ఆక్వా రైతులు తమ పంటను నిలువ చేసుకునే విధంగా సహకరించాలి.
- మేతల ధరలు తగ్గించాలి.
- రొయ్య ధరల స్థిరీకరణ మండలి ఏర్పాటుచేయాలి అని అన్నారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా జనసేన పార్టీ రాష్ట్ర పీఏసీ సభ్యులు కనకరాజు సూరి, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఘంటసాల వెంకటలక్ష్మి, భీమవరం పట్టణ అధ్యక్షులు చెనమల్ల చంద్రశేఖర్, తణుకు నియోజకవర్గ ఇన్చార్జ్ విడివాడ రామచంద్రరావు, ఏలూరు జనసేన పార్టీ ఇన్చార్జి రెడ్డి అప్పలనాయుడు, చింతలపూడి నియోజకవర్గ ఇన్చార్జ్ మేక ఈశ్వరయ్య, ఉండి నియోజవర్గం ఇంచార్జ్ జుత్తుగ నాగరాజు, జనసైనికులు, వీర మహిళలు, జనసేన నాయకులు ఆక్వా రైతులు పాల్గొన్నారు.

## శిలాఫలకాలకే పరిమితం అయినా మినీ స్టేడియం : నిర్మాణం చేపట్టాలని సిద్దు ఆధ్వర్యంలో నిరసన



**కావలి ( జనస్వరం )** : నెల్లూరు జిల్లా కావలి పట్టణం నందు మినీ స్టేడియం నిర్మించాలని కోరుతూ జనసేన నాయకుడు సిద్దు ఆధ్వర్యంలో జనసేన కార్యకర్తలతో కలిసి మంగళవారం నాడు నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా సిద్దు మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో అన్ని చోట్ల మినీ స్టేడియం ఉందని క్రీడాకారులు ఎక్కువగా ఉన్న కావలి ప్రాంతంలో మినీ స్టేడియం లేదని అన్నారు. ఎమ్మెల్యే చొరవ తీసుకొని వెంటనే ఆగి ఉన్న మినీ స్టేడియం పనులు ప్రారంభించాలని కోరుతూ జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కావలి నియోజకవర్గ కాపు,బలిజ అధ్యక్షులు మరియు జనసేన జిల్లా కార్యదర్శి తోట శేషయ్య, కావలి రూరల్ అధ్యక్షులు తిరుపతి స్వామి మనోజ్, తోట సాయి, అలహరి ఫణి, కార్తీక్, జోషి, శ్రీహరి, ప్రమోద్ జనసేన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆక్వా రైతుల ఆక్రందన – చలో అమలాపురం




**అమలాపురం ( జనస్వరం )** : ఆక్వా రైతుఆక్రందన కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ గారికి ఆక్వారైతుల కష్టాల గురించి వినతిపత్రం ఇవ్వడానికి అమలాపురం గడియార స్తంభం నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీగా వెళ్లి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. 1. ఆక్వా రైతులకు మద్దతుగా వారి డిమాండ్లు ఆక్వా రైతులకు విద్యుత్ సబ్సిడీ ఇవ్వాలి... 2. ప్రభుత్వమే కోల్డ్ స్టోరేజ్ లు ఏర్పాటు చేయాలి. 3. గ్రేడింగ్ సక్రమంగా జరిగి పీస్ టు పీస్ ధర నిర్ణయించాలి. 4. ఆకాశన్నంటిన ఫీడ్ ధరలను తగ్గించాలి. వీటిని వెంటనే పరిష్కరించాలి అని జనసేన పార్టీ ఆధ్వర్యంలో కలెక్టర్ గారికి వినతిపత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంతం నానాజీ గారు, శెట్టిబత్తుల రాజబాబు గారు, పితాని బాలకృష్ణ గారు, DMR శేఖర్ గారు, పోలిశెట్టి చంద్రశేఖర్ గారు, బండారు శ్రీనివాస్ గారు, మరెడ్డి శ్రీనివాస్ గారు, సంగిశెట్టి అశోక్, గొల్లప్రోలు మండల అధ్యక్షుడు అమరధి వల్లి రామకృష్ణ, పుణ్యమంతుల మూర్తి, దేశిరెడ్డి సతీష్, నామా సాయి బాబు,జిల్లా కార్యవర్గ సభ్యులు, జిల్లా నాయకులు, వీరమహిళలు, జిల్లా నలుమూలల నుండి వచ్చిన కార్యకర్తలు, జన సైనికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాజోలు నియోజక వర్గ జనసేన నాయకులు, రాష్ట్ర జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు,సర్పంచ్ లు ఎంపీటీసీ లు వార్డ్ మెంబర్లు, గ్రామ శాఖ అధ్యక్షులు జనసైనికులు వీర మహిళలు ఆక్వా రైతులు పాల్గొన్నారు

## ప్రజలలో జనసేనకు విశేష స్పందన : మాకినీడి శేషుకుమారి

**పిఠాపురం ( జనస్వరం )** : రాష్ట్ర అభివృద్ధికై.. జనసేనకు ఒక్క చాన్స్ ఇవ్వండి కార్యక్రమంలో భాగంగా నాల్గవ రోజు జనసేన పార్టీ పిఠాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ మాకినీడి శేషుకుమారి 22వ వార్డు కత్తులగూడెంలో ఆమె పర్యటించారు. స్థానికుల సమస్యలు, వారి కష్టాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ జనసేనకు పిఠాపురంలోనే గాక రాష్ట్ర మొత్తం విశేష స్పందన లభిస్తుందని అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుత ప్రభుత్వంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని మూడున్నర సంవత్సరాలు పైగా ఈ ఇబ్బందులు అనుభవించిన ప్రజలు ప్రత్యామ్నాయంగా జనసేన చూస్తున్నారని ఇది జనసేన గెలుపుకు శుభసూచకమని ఆమె అన్నారు. స్థానిక ప్రజలు వారికి ఉన్న డ్రైనేజీ సమస్యలు, వీధి కులాయి సమస్యలు వివరించారన్నారు. వాటిని జనసేన ప్రభుత్వం వచ్చిన రోజుల్లోపు పరిష్కారం చేస్తామన్నారు. ఇల్లు లేని వారికి కాకుండా నాలుగైదు ఇల్లు ఉన్నవారికి ఈ ప్రభుత్వం ఇల్లు ఇచ్చిందన్నారు. ప్రచారానికి వెళ్తుంటే జనసేన సిద్ధాంతాలు మాకంటే ముందు ప్రజలే మాకు వివరిస్తున్నారు, ఇది చూస్తుంటే జనసేన ప్రజలను పవన్ కళ్యాణ్ గారి సుపరిపాలన వైపు ఎంతల చేస్తున్నాయో అర్థమవుతుంది అన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన జనసేన నాయకులకు, ప్రజలకు ఆమె ధన్యవాదాలు తెలియజేశారు.



## జగనన్న కాలనీలు పెద్ద స్కామ్ లా మారాయి : కేతంరెడ్డి వినోద్ రెడ్డి



**నెల్లూరు ( జనస్వరం )** : సిటీ నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్విరామంగా, నిరాటంకంగా జరుగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం 198వ రోజున 43వ డివిజన్ దారాల వీధి ప్రాంతంలో జరిగింది. ఇక్కడ ప్రతి ఇంటికి తిరిగిన కేతంరెడ్డి ప్రజల సమస్యలను అధ్యయనం చేసి పరిష్కారం దిశగా పోరాడుతామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఇళ్ళు లేని పేదలందరికీ ఇళ్ళు కట్టిస్తామన్న హామీతో అధికారంలోకి వచ్చిన వైసీపీ ఊరు చివర బీడు భూములను తమ పార్టీ ఎమ్మెల్యేలు, నాయకుల చేత కొనిపించి అధిక ధరలకు విక్రయించి రియల్ ఎస్టేట్ మోసాలకు పాల్పడిందని అన్నారు. జగనన్న కాలనీల పేరుతో పనికిరాని పట్టాలను పేదల చేతికిచ్చి ఆ బీడు భూములను గాలికి వదిలేసిందని దుయ్యబట్టారు. ప్రభుత్వం ఒక్క ఇంటిని కూడా పేదలకు కట్టివ్వలేదని ఈ స్కామ్ ని ప్రజలందరూ గ్రహించారని అన్నారు. రానున్న ఎన్నికల తర్వాత ప్రజలందరి ఆశీస్సులతో ఏర్పడబోయే పవనన్న ప్రభుత్వంలో ఈ స్కామ్ అంశాలను వెలికితీసి బాధ్యులను శిక్షించి పేదలందరికి ఇళ్ళు కట్టిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమాజ సేవ చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత

**ఎమ్మిగనూరు ( జనస్వరం )** : మెగా ఫ్యాన్స్ సేవా సమితి తాలూకా అధ్యక్షులు రాహుల్ సాగర్ జన్మదినాన్ని పురస్కరించుకుని స్థానిక వేదాస్ వృద్ధాశ్రమం నందు వృద్ధులకు అల్పాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తాలూకా అధ్యక్షులు రాహుల్ సాగర్, కార్యదర్శి భరత్ సాగర్, లు మాట్లాడుతూ నేటి సమాజంలో ప్రతి ఒక్కరూ సేవాగుణం కలిగి ఉండాలి ప్రతిఒక్కరూ తమ్ముకు తోచిన విధంగా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. తమకు స్ఫూర్తి ఇచ్చిన మెగాస్టార్ చిరంజీవి గారి అడుగుజాడల్లో నడుస్తూ రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైతన్య, రమేష్, శివ, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



## "ఇంటింటా జనసేన" కార్యక్రమం

**అనంతపురం ( జనస్వరం )** : నియోజకవర్గంలో రుద్రంపేట పంచాయితీ నందు క్రియాశీలక సభ్యులను కలిసి వారి ఇంటికి వెళ్లి క్రియాశీలక సభ్యత్వ కిట్లు అందజేస్తూ, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారు ఏ ఆశయ సాధన కోసమైతే జనసేన పార్టీని స్థాపించారో... ఆ ఆశయాలను వివరిస్తూ ప్రజలతో మమేకమై స్థానిక సమస్యలు తెలుసుకొని జనసేన పార్టీ ఆవశ్యకతను తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి, లీగల్ సెల్ అధ్యక్షులు మురళీకృష్ణ, మెరుగు శ్రీనివాస్, వెంకటాద్రి నాయక్, నారాయణ నాయక్, హేమంత్ నాయక్, కళ్యాణ్, కర్ణ , పురుషోత్తం నాయక్, పోతురాజుల అశోక్, పబ్బిశెట్టి మంజునాథ్, ప్రవీణ్ కుమార్ మరియు జనసేన నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# న్యాయస్థానం సాక్షిగా పోలీసులే దొంగలుగా మారారు : జనసేన నేత కిరణ్ రాయల్

- న్యాయమూర్తికి తెలియకుండా నా ఫోన్లు ఎత్తుకెళ్లారు
- ఫోన్లో సమాచారం బయటకు వస్తే చర్యలు తప్పవని జడ్జి హెచ్చరించారు
- ఫోన్లు ఎఫ్.ఎస్.ఎల్.కి పంపడంపై హైకోర్టు స్టే ఇచ్చింది
- వైసీపీలో చేరాలని నగరి సి.ఐ. వేధింపులు
- ప్రాణం ఉన్నంత వరకు పవన్ కళ్యాణ్ తోనే నా ప్రయాణం
- విజయవాడ మీడియా సమావేశంలో జనసేన తిరుపతి ఇంఛార్జి కిరణ్ రాయల్




**విజయవాడ, (జనస్వరం)** : దేశ చరిత్రలోనే మొట్టమొదటిసారిగా న్యాయస్థానంలో పోలీసులు దొంగతనం చేశారని, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ తిరుపతి ఇంఛార్జి కిరణ్ రాయల్ డిమాండ్ చేశారు. న్యాయమూర్తికి తెలియకుండా అక్కడి ఉద్యోగిని మభ్యపెట్టి నా రెండు మొబైల్ ఫోన్లను దొంగలించడం సిగ్గుచేటని అన్నారు. తాడేపల్లి ప్యాలెస్ ఆదేశాల మేరకే న్యాయస్థానంలో పోలీసులు దొంగతనానికి ఒడిగట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మొబైల్ ఫోన్లో డేటా బయటకు వస్తే సంబంధిత పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని నగరి న్యాయస్థానం న్యాయమూర్తే ఆదేశాలు జారీ చేశారంటే రాష్ట్రంలో పరిస్థితి ఎంత దిగజారిపోయిందో అర్థం చేసుకోవాలన్నారు. తన ఫోన్లు ఫోరెన్సిక్ ల్యాబ్ కి పంపాలనే పోలీసుల ప్రయత్నంపై గౌరవ హైకోర్టు స్టే విధించిందని తెలియచేశారు. బుధవారం సాయంత్రం విజయవాడలో మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా కిరణ్ రాయల్ మాట్లాడుతూ "మంత్రి రోజాపై విమర్శలు చేసినందుకు ఈ నెల 11న నేను ఇంట్లో ఉండగా పోలీసులు వచ్చి అరెస్టు చేశారు. అరెస్టు అక్రమమని న్యాయమూర్తి గుర్తించడం వల్లే బెయిల్ ఇచ్చి నన్ను పంపించేశారు. అరెస్టు సమయంలో నా రెండు మొబైల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వైసీపీలో చేరాలని లేకపోతే నీ అంతు చూస్తామని గత 15 రోజుల నుంచి నగరి సి.ఐ. వేధిస్తున్నారు. ఆమె నాతో ఉన్న జనసేన నాయకులను కూడా భయభ్రాంతులకు గురి చేస్తున్నారు.

- న్యాయస్థానంలోనే దొంగతనం చేశారు :

నా దగ్గర నుంచి స్వాధీనం చేసుకున్న రెండు మొబైల్ ఫోన్లు నాకు ఇప్పించాలని నగరి కోర్టులో పిటీషన్ వేశాను. మంత్రిని విమర్శించిన డేటా ఆ ఫోన్లో ఉంది. వాటిని సేకరించాకా ఇస్తామని పోలీసులు సమాధానం చెప్పారు. దానికి కోర్టు కూడా అనుమతి ఇచ్చింది. రోజాపై చేసిన విమర్శలు యూట్యూబ్, ఫేస్ బుక్ లో ఉన్నాయి. నా మొబైల్ ఫోన్లతో పనేంటి అని హైకోర్టులో పిటీషన్ వేశాను. మరో వైపు పోలీసులు నగరి న్యాయమూర్తి భోజనం విరామ సమయంలో అక్కడి ఉద్యోగిని మోసం చేసి మొబైల్ ఫోన్లను ఎత్తుకెళ్లిపోయారు. దేశ చరిత్రలో మొదటిసారి పోలీసులు న్యాయ స్థానంలో దొంగతనం చేశారు. మొబైల్ ఫోన్ నుంచి ఎటువంటి సమాచారం బయటకు వచ్చినా సంబంధిత పోలీస్ అధికారులపై చర్యలు తీసుకొంటామని సాక్షాత్తూ న్యాయమూర్తి మెమో జారీ చేశారు. న్యాయస్థానంలో దొంగతనం చేస్తే మెమో ఇస్తారు, సస్పెండ్ చేస్తారనే ఆ సి.ఐ.కు తెలుసు... తెలిసే తాడేపల్లి ప్యాలస్ ఆదేశాల మేరకే బరి తెగించి మొబైల్ ఫోన్లు దొంగతనం చేశారు.

- పోలీసుల ద్వారా భయభ్రాంతులకు గురి చేస్తున్నారు :

కిరణ్ రాయల్ ఏం చేస్తున్నాడు? ఎక్కడికి వెళ్తున్నాడు? ఎవరితో మాట్లాడుతున్నాడు? ఇదే పనిగా వైసీపీ నాయకులు పెట్టుకున్నారు. నిజంగా జగన్ కి నా మీద ఎందుకంత ఆదుర్దా. అలాగే టీటీడీలో ఒక అధికారి తన పని పక్కన పెట్టి మరి నా గురించే ఆలోచిస్తున్నాడు. ఒక ఎస్.పి. పర్యవేక్షణలో నా మొబైల్ ఫోన్ ను ఓపెన్ చేశారు. అందులో డేటాను చోరీ చేశారు. దానిని సంబంధించిన ఆధారాలు నా దగ్గర ఉన్నాయి. వీటిని త్వరలోనే కోర్టులో సబ్మిట్ చేసి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకునేలా పోరాటం చేస్తాం. వైసీపీ నాయకులకు నిజంగా దమ్ము, ధైర్యం ఉంటే ప్రభుత్వ పాలసీపై నాతో మాట్లాడాలి. అంతే తప్ప నాయకులను, కార్యకర్తలను భయభ్రాంతులకు గురి చేసేలా పోలీస్ వ్యవస్థను ఉపయోగించడం కాదు. నా కేసులో హైకోర్టు స్టే ఇచ్చింది. నా మొబైల్ ఫోన్ లో ఉన్న సమాచారం బయటకు వచ్చిందో... డీఎస్పీతో పాటు సి.ఐ. ఇద్దరు కానిస్టేబుల్స్ ను కోర్టుకు ఈడుస్తాన"ని హెచ్చరించారు.

- డీజీపీ చర్యలు తీసుకోండి : పోతిన వెంకట మహేష్

జనసేన పార్టీ అధికార ప్రతినిధి పోతిన వెంకట మహేష్ మాట్లాడుతూ... "మా పార్టీ నాయకులు కిరణ్ రాయల్ మీద పోలీసుల వేధింపులు తక్షణమే ఆపేయాలి. పోలీసులు చట్టానికి లోబడి పనిచేయాలి తప్ప... వైసీపీ నాయకులు, మంత్రులు, ఎమ్మెల్యేలు ఆదేశాల మేరకు కాదు. పోలీసులు చట్టానికి లోబడి పనిచేసి ఉంటే ఈ రోజు పోలీసులు... పోలీసుల్లా ఉండేవారు. కానీ వైసీపీ నాయకుల ఆదేశాల మేరకు పనిచేయడంతో పోలీసులు... దొంగల్లా మారాల్సిన పరిస్థితి వచ్చింది. త్వరలోనే పోలీసులకు న్యాయస్థానంలో శిక్ష పడుతుందనే అనుమానం కూడా మాకు కలుగుతోంది. స్వయంగా న్యాయమూర్తి రెండు ఫోన్లను తీసుకొచ్చి కోర్టులో ఉంచాలని ఆదేశాలు జారీ చేశారంటే పోలీసులు ఎంత తీవ్రమైన నేరం చేశారో అర్థం చేసుకోవచ్చు. ప్రభుత్వ వైఫల్యాలను, మంత్రి చేసిన అవినీతిని ప్రశ్నిస్తే ఇంత దుర్మార్గంగా వ్యవహరిస్తారా? కిరణ్ రాయల్ అడిగిన అన్ని ప్రశ్నలకు చిత్తూరు జిల్లా నాయకులు సమాధానం చెప్పాలి. తిరుమల లాంటి పుణ్యక్షేత్రం దగ్గర్లోనే పెట్టుకొని ఇలాంటి పాపకార్యాలకు ఒడిగట్టడానికి మీకు సిగ్గుందా అని అడుగుతున్నాం. మీకు నిజంగా దమ్ము, ధైర్యం ఉంటే కిరణ్ రాయల్ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పాలి తప్ప... పోలీసులతో నిర్భందించో, అక్రమంగా కేసులపెట్టో... రిమాండ్లు విధించో... సెల్ ఫోన్ దొంగలించే ఒత్తిడి చేయాలని చూస్తే... ఇలాంటి ఒత్తిడులకు భయపడే వ్యక్తి కిరణ్ రాయల్ కాదు. ప్రభుత్వ అవినీతిని ప్రతి ఒక్కరికి తెలియజేస్తాం. మా అధ్యక్షులు పవన్ కల్యాణ్ చెప్పినట్లు వైసీపీ విముక్త ఆంధ్రప్రదేశ్ జరిగి తీరుతుంది. మా విప్లవ సేన చేతిలో వైసీపీ పరాభవం తప్పదు. ఇది తథ్యం. చెప్పులు లేకుండా వైసీపీ నాయకులను, మంత్రులను నడిపిస్తామని కిరణ్ రాయల్ చెప్పారు. అది తప్పక జరుగుతుంది. సెల్ ఫోన్లు దొంగతనం విషయమై డీజీపీ స్పందించాలి. సంబంధిత పోలీస్ అధికారులను సస్పెండ్ చేయాలి. లేకపోతే మిమ్మల్ని కూడా అనుమానించాల్సి వస్తుందని అన్నారు.

## వందరోజులు పూర్తి చేసిన వైసీపీ ప్రభుత్వ గడప గడపకు కార్యక్రమంలో ఎన్ని సమస్యలు పరిష్కరించారు?



అరకు ( జనస్వరం ) : జనసేనపార్టీ ఆరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి మాదాల శ్రీరాములు మాట్లాడుతూ ఆరకు నియోజకవర్గంలో గడప గడపకి మన ప్రభుత్వం కార్యక్రమం వందరోజులు పూర్తి అయిన సందర్భముగా సంబరాలు చేసుకోవడం కాదు గడప గడపకు తిరిగి సమస్యలు కళ్లారా చూసారా అని ధ్వజమెత్తారు. ఎన్ని గ్రామాల్లో సమస్యలున్నాయి? ఎన్ని గ్రామాల్లో రోడ్లు ఉన్నాయి? ఎన్ని గ్రామాల్లో మంచి నీరు ఉంది ? గడప గడపలో తిరిగిన అధికారులు, స్థానిక శాసన సభ్యులు ఎన్ని సమస్యలు పరిష్కరించారని కోరారు. సమస్యలు తెలుసుకోవడానికి కార్యక్రమం చేశారా? సమస్యలు పరిష్కరించడానికి కార్యక్రమాలు చేస్తున్నారా ? గడప గడప కు కార్యక్రమలు చేసి ఎన్ని గ్రామాల్లో సమస్యలు గుర్తించారు ఎన్ని సమస్యలు పరిష్కరించారు వెంటనే ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గిరిజన ప్రాంతాల్లో రోడ్లు ఉన్నాయి బస్సులు లేవు? కొన్ని మారుమూల గ్రామాల్లో అసలు రోడ్లు లేని పరిస్థితి? మంచినీటి సదుపాయం లేని గ్రామాలు ఎన్నో ఉన్నాయి. ఇవి గడప గడప కార్యక్రమంలో కనిపించలేదా ? అని నిలదీశారు. వందరోజులు పూర్తి చేసి సంబరాలు చేయడం కాదు ముందు గిరిజన గ్రామాలు అభివృద్ధి చేయండి అని జనసేనపార్టీ నాయకులు మాదాల శ్రీరాములు తీవ్రస్థాయిలో ప్రభుత్వంపై మండిపడ్డారు.

## దివ్యాంగులకు ఇచ్చే పథకాలలో ఎలాంటి కండిషన్స్ లేకుండా దివ్యాంగుడైతే ఇవ్వాలి



**బాపట్ల ( జనస్వరం )** : జనసేన పార్టీ దివ్యాంగుల జనసైనికుడు గోగన ఆదిశేషు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు అవుతున్న మూడుసార్లు డిసెంబర్ 3 ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని అవమాన పరిచారని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్మోహన్ రెడ్డి నాలుగో సంవత్సరం అయినా దివ్యాంగుల సమస్యల మీద పరిష్కరించాలని కోరుతూ

1. అధికారంలోకి వచ్చినప్పటి నుండి పెళ్లి చేసుకున్న దివ్యాంగులందరికీ చదువుతో సంబంధం లేకుండా పెళ్లి కానుక ఇవ్వాలి.
2. దివ్యాంగులందరకూ 300 యూనిట్లు ఉచిత కరెంటు కల్పించాలి
3. దివ్యాంగుల2016 హక్కుల చట్టాన్ని వెంటనే అమలు చేయాలి
4. కొత్త జిల్లాల్లో దివ్యాంగుల సంక్షేమ శాఖ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలి
5. దివ్యాంగులకి మోటార్ వాహనాలకు చదువుతో సంబంధం లేకుండా ఇవ్వాలి
6. దివ్యాంగులు బడ్జెట్ వెయ్యి కోట్లు విడుదల చేయాలి

పైన ఉన్న దివ్యాంగుల సమస్యలన్నీ కూడా డిసెంబర్ 3 దివ్యాంగుల దినోత్సవం రోజు పూర్తిస్థాయిలో అమలు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కగ్గా రామారావు, తాటిశెట్టి శ్రీనివాసరావు, ఫణీంద్ర చంద్రశేఖర్, తాడిచెట్టి గోపికృష్ణ, రెడ్డి సుధాకర్, గండికోట బ్రహ్మయ్య, నందూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఫుడ్ పాయిజన్ అయిన విద్యార్థులను పరామర్శించిన జనసేన నాయకులు

**శింగనమల, (జనస్వరం)** : శింగనమల మండల కేంద్రములోని కస్తూరిభాయి స్కూలునందు ఫుడ్ పాయిజన్ అయిన విద్యార్థులను అనంతపురం పావని హాస్పిటల్ నందు చాలా ఇబ్బంది పడుతున్నవారిని జిల్లా అధికార ప్రతినిధి సాకే మురళీకృష్ణ పరామర్శించారు. ఈ సందర్భంగా మురళి కృష్ణ మాట్లాడూతూ సాయంత్రము 4 గంటలు నుండి విద్యార్థులు, కడుపునొప్పి, వాంతులు, విరేచనాలుతో ఇబ్బంది పడుతుంటే దాదాపుగా 8 గంటలపైన విద్యార్థులను స్కూలు HO హస్పిటల్ కు జాయిన్ చేయడము ఇంతనిర్లక్ష్యమా! అని ప్రశ్నించారు. కావున ఫుడ్ పాయిజన్ కు కారణమైన వారిని తక్షణమే సస్పెండ్ చేయాలని సంబంధిత అధికారులను డిమాండ్ చేయడమైనది. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి పురుషోత్తం రెడ్డి, మన్నల పెద్దిరాజు, అరటి తాహిర్ పరామర్శించారు.



# దేవాలయాల ఆస్తులను వదలని కదిరి వైసీపీ ఎమ్మెల్యే : కదిరి జనసేన ఇంచార్జ్ భైరవ ప్రసాద్

కదిరి ( జనస్వరం ) : తిమ్మమాంబ దేవాలయాన్ని తర తరాలుగా ఆ గ్రామస్థులు కుల దైవంగా భావించి స్వచ్ఛందంగా భూములు ఇచ్చి ఆలయ అభివృద్ధి కోసం తామే స్వయంగా విరాళాలు సేకరించి అభివృద్ధి చేసుకుంటున్నారు అక్కడి గ్రామ ప్రజలు. ఇదే అదునుగా భావించి దేవాదాయ ధర్మాదాయ శాఖ వారు గ్రామ కమిటీని కానీ, గ్రామ సర్పంచ్ కి కానీ, గ్రామ ప్రజలకు కానీ ఏటువంటి సమాచారం అందించకుండా నియంతృత్వ ధోరణితో స్థానిక వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే తమ కార్యకర్తలకు కమిటీలో స్థానం కల్పించి ఆలయ అభివృద్ధికి కేటాయించే నిధులను దోచుకోవాలనే ఒక దురుద్దేశంతో ప్రశాంతంగా అమ్మవారికి నిత్యం పూజలు, భజనలు దూప దీప నైవేద్యాలు జరుపుకుంటున్న వారి మధ్య రాజకీయ కుట్రతో వారి ఐక్యతను దెబ్బతీయాలని తిమ్మమ్మ మర్రిమాను శ్రీ తిమ్మమ్మ – బాల వీరయ్య ల దేవాలయాన్ని దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిధిలోకి తీసుకున్నాం అంటూ ఒక కొత్త డ్రామాకు తెర తీశారు స్థానిక ఎమ్మెల్యే. కేవలం ఒకే సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులు అక్కడ ఉన్నారని భవిష్యత్తులో రాజకీయంగా వీరికి ఇబ్బంది కలుగుతుందని భావించి బలిజలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పతున్నారా...!! అనే విధంగా ఈ స్థానిక ఎమ్మెల్యే తీరు ఉందని మా తిమ్మమ్మ మర్రిమాను ఆలయం చుట్టూ 8.5 ఏకరాలలో ప్రభుత్వానికి సంబందించిన ఒక సెంటు భూమి కూడా లేదు అంతే కాకుండా ఆలయ పునర్నిర్మాణం కూడా M.S. రామయ్య కుటుంబ సభ్యులు, అమర నారాయణ ట్రస్ట్ ( కైవారం) వారు నిర్మించడం జరిగింది అలాగే ఇప్పటికీ పూజరులకు, గైడ్ కు జీతాలు ఇస్తున్నది కూడా వారే. ఇప్పుడు దేవాదాయ ధర్మాదాయ శాఖ వారు మీ ఆలయాన్ని 2013 వ సంవత్సరంలోనే దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిధిలో ఉందని గ్రామస్థులకు ఏటువంటి సమాచారం అందించకుండా చాలా తెలివిగా స్థానిక ఎమ్మెల్యే కనుసన్నల్లో జరుగుతోంది. ఆలయ స్వాధీనం చేసుకుని కేవలం తమ పార్టీ నాయకులకు పదవులు కట్టబెట్టాలని చూస్తున్నారు. 2013 వ సంవత్సరంలోనే ఆలయం దేవాదాయ శాఖ పరిధిలోకి



వెళ్లినట్లైతే మీరు ఇంతరకూ ఇక్కడ నిత్యం పూజలు నిర్వహిస్తున్న పూజారులకు,తిమ్మమ్మ మర్రిమాను శ్రీ తిమ్మమ్మ చరిత్రను అమ్మవారి ఆలయ దర్శనం కోసం వచ్చే భక్తులకు ఆమె జీవిత చరిత్రను తెలుపుతున్న గైడ్ కు జీతాలు ఇచ్చారా...! అని కదిరి నియోజక వర్గం జనసేన పార్టీ ఇంచార్జీ భైరవ ప్రసాద్ గారు మీడియా ముఖంగా తెలపడం జరిగింది.

మీకు రాష్ట్ర ప్రజలు అధికారాన్ని కట్టబెట్టింది వారి సమస్యలను పరిష్కరించడం కోసం మాత్రమే కానీ వారిపై పెత్తనం చెలాయించడం కోసం కాదని కదిరి ప్రాంత అభివృద్ధికి కృషి చెయ్యాలని గ్రామప్రజల, భక్తుల మనోభావాలు, హిందూ ధర్మానికి, ఆచార కట్టుబాట్లు దెబ్బతినేలా మీ ఇష్టానుసారంగా చేస్తాం అంటే ఊరుకునేది లేదు. గ్రామస్థుల మనోభావాలను పరిగణలోకి తీసుకొని ఈ రాష్ట్ర ప్రభుత్వం కానీ దేవాదాయ ధర్మాదాయ శాఖ వారు కానీ, స్థానిక ఎమ్మెల్యే కానీ తిమ్మమ్మ ఆలయ కమిటీ సభ్యులకు ఇచ్చిన నోటీసులను వెనక్కి తీసుకోవాలని అలా కానీ పక్షంలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ గారి దృష్టికి ఈ సమస్యను తీసుకొని వెళతామని తెలిపారు. 2019 వ సంవత్సరంలో శ్రీ మద్ ఖాద్రీ లక్ష్మీ నరసింహ స్వామి కోనేరును అభివృద్ధి చేస్తాం అని 2.14 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేపించుకోని కోనేరును ఏమాత్రం అభివృద్ధి చెయ్యకుండా కాలయాపన చేస్తూ నేటికీ కోనేరు అలాగే ఉంది నిధులు మాత్రం మాయం అయిపోయాయి స్థానిక నేతల జేబుల్లోకి అధికారుల ఖాతాల్లోకి చేరిపోయాయి. 3 సంవత్సరాల కాలం గడుస్తున్నా ఇప్పటికీ అభివృద్ధి పనులు మాత్రం జరగలేదు శ్రీ వారి బ్రహ్మోత్సవాలకు అమల్లోకి తెస్తాం తెస్తాం అని ఉత్తర కుమార పలుకులు పలుకుతున్నారు. ఇదేం అని ప్రశ్నించిన వారిపై బెదిరింపులకు పాల్పడుతున్నారు.

తిమ్మమాంబ ఆలయాన్ని దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిధిలో తీసుకుంటున్నాం అని గ్రామస్థులకు, ఆలయ కమిటీ సభ్యులకు ప్రభుత్వం ఇచ్చిన నోటీసులను వెనక్కి తీసుకోవాలని, లేనిపక్షంలో స్థానికంగా ఏర్పాటు చేసిన అఖిలపక్షం వారు తీసుకొనే నిర్ణయానికి జనసేనపార్టీ పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని, గూటిబైలు గ్రామ ప్రజల వెన్నంటి ఉంటామని భైరవ ప్రసాద్ తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జన సేన పార్టీ మండల కన్వీనర్ మేకల చెరువు చౌదరి, సర్పంచ్ విష్ణుమూర్తి, మాజీ ఎంపీపీ శ్రీనివాసులు, మాజీ వైస్ ఎంపీపీ వెంకటనారాయన, జనసేన జిల్లా కార్యక్రమాల నిర్వహణ కమిటీ సభ్యులు లక్ష్మణ్, ఎర్రంశెట్టి రమేష్, హరి, రాయల్ పీపుల్ ఫ్రంట్ మండల కన్వీనర్లు పసుపులేటి హరి, ఉలింజల మహేశ్వర్, తిమ్మమ్మ వంశీకులు సభ్యులు భక్తవత్సలము, భాస్కర్, గంగిరెడ్డి,రాజ శేఖర్, గ్రామ ప్రజలు, మహిళలు, యువకులు పెద్దయెత్తున పాల్గొని తిమ్మమ్మను అన్యుల పాలుకాకుండా రక్షించుకునేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

## కృష్ణానది ప్రవాహానికి నష్టం కలిగేలా వైసీపీ చర్యలు : గాదె వెంకటేశ్వరరావు

**గుంటూరు ( జనస్వరం )** : ప్రకృతి సిద్ధంగా ప్రవహించే కృష్ణానది ప్రవాహానికి నష్టం కలిగేలా.. వందల మీటర్ల పొడవునా .. కొల్లిపోరలో అక్రమ ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయని... పూర్తిగా అధికార పార్టీ నాయకుల కనుసన్నల్లోనే ఇదంతా జరుగుతుందని జనసేనపార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు అన్నారు. ఆయన మాట్లాడుతూ తెనాలి నియోజకవర్గం కొల్లిపోర మండలంలో యథేచ్ఛగా అక్రమ ఇసుక తవ్వకాలు జరుపుతున్నారని.. దీని వలన సహజ సిద్ధంగా ప్రవహించే నది ప్రవాహానికి నష్టం కలుగుతోందని... రానున్న రోజుల్లో లంక గ్రామాలకు పెను ప్రమాదంగా మారుతుందని హెచ్చరించారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత నుండి 2019 వరకు ఇక్కడ ఎటువంటి ఇసుక తవ్వకాలు చేపట్టలేదన్నారు.. జగన్ ముఖ్యమంత్రి అయ్యాక అనూహ్యంగా ఆయన చూపు ఈ ప్రాంతంపై పడిందని.. పెద్ద పెద్ద బుల్డోజర్స్ తో ఇసుక తవ్వకాలు జరుపుతున్నారని అన్నారు. నది చట్టాల ప్రకారం ఎటువంటి యంత్రాలతో నది లో ఇసుక తవ్వకాలు జరపకూడదని చెప్తుంటే... చట్టాలను కూడా ఖాతరు చేయకుండా ఇష్టా రాజ్యాంగా నది గర్భంలో తవ్వకాలు చేస్తున్న అధికారులు మొద్దు నిద్ర పోతున్నారని అన్నారు. కొల్లిపొర అక్రమ ఇసుక తవ్వకాలలో అధికారులు నామ మాత్రమేనని.. అధికార వైసీపీ పార్టీ నాయకులు చెప్పిందే అక్కడ జరుగుతుందని గాదె అన్నారు... నది పోరులో జరుగుతున్న ఇసుక తవ్వకాలపై సంబంధిత అధికారులను సంప్రదిస్తే అనూహ్యమైన సమాధానాలు చెప్పరాని.. కొంత మంది అధికారులు సమాధానం చెప్పడానికి నిరాకరించారని అన్నారు.. మైన్స్ డిపార్ట్మెంట్.. అటవీ శాఖ..ఇరిగేషన్ AD లను సమాచారం అడిగితే చెప్పలేదన్నారు... ప్రకటనలో ఇసుక టన్ను 425 –



ర్యాంపు లో 625 రూ.. ముఖ్యమంత్రి జగన్ అట్టహాసంగా నాణ్యమైన ఇసుక టన్ను 425 కె ఇస్తున్నామని గొప్పలు చెప్పున్నారని.. వాస్తవ పరిస్థితులు చూస్తుంటే ఇసుక ర్యాంపు లో 625 రూ వసూలు చేస్తున్నారని.. 200 ఎక్కువ ఎందుకని అడిగితే మాకు తెలియదు అంటూ అక్కడ పని చేస్తున్న వారు సమాధానం చెప్పరాని అన్నారు... ఈ విధానంగా చూస్తే అన్ని విధాలుగా నష్టం కలుగుతున్న అధికారులకు మాత్రం చీమ కుట్టనట్లు కూడలేదన్నారు. ఇదే విదంగా కొనసాగితే జనసేన పార్టీ నుండి నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ కు కూడా వెళ్తామని.. నదులను కాపాడుకోవాల్సిన బాధ్యత మందరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర కార్యదర్శి బండారు రవికాంత్, జిల్లా నాయకులు ఇస్మాయిల్ బేగ్, అడపా మాణిక్యాలరావు,నారదాసు రామచంద్ర ప్రసాద్, సోమరౌతు అనురాధ,మత్తి భాస్కర్,మేకల రామయ్య, అప్పారావు, సూర్య, కృష్ణ మోహన, మండల అధ్యక్షులు పసుపులేటి శ్రీను, ఎర్రు వెంకయ్య, వాస శ్రీనివాస్, వెంకటేశ్వరరావు, చింత శివ,నేరెళ్ల నాని, గంగరాజు, పెతెల్ల మల్లి గార్లు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## వైసీపీ పార్టీలో చేరనందుకే నాపైన అక్రమ కేసులు : కిరణ్ రాయల్

**తిరుపతి ( జనస్వరం )** : తిరుమల టు నగిరి కేంద్రంగా టార్గెట్ చేసుకొని అభం శుభం తెలియని తనను అక్రమ అరెస్టులు చేసి తన పరువు ప్రతిష్టలను దిగజార్చిన పోలీసుల అధికారులను హెచ్చరిస్తూ, రానున్నది తమ జనసేన ప్రభుత్వమేనని ఒక్కొక్కరికి నరకాన్ని చూపిస్తానని ప్రెస్మీట్లో శుక్రవారం జనసేన పార్టీ అసెంబ్లీ ఇన్చార్జ్ కిరణ్ రాయల్ వెల్లడించారు. జనసేన నేతలు జిల్లా ఇన్చార్జి డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ నగర అధ్యక్షుడు రాజారెడ్డి, అడ్వకేట్ ముక్కు సత్తివంతుడు, ఆకేపాటి సుభాషిని, బాబ్జి, కీర్తన, సుమన్ బాబు , కిషోర్, ఆది కేశవులు, రమేష్ తదితరులతో కలిసి కిరణ్ మాట్లాడుతూ గత అక్టోబర్ 18వ తేదీ నగిరి ప్రాంత కౌన్సిలర్ సంధ్యారాణి ఉద్దేశపూర్వకంగా మంత్రి రోజా, టిటిడి ఈవో ధర్మారెడ్డిలపై తాను దుర్భాషలాడానని నగిరి పోలీస్ స్టేషన్ లో కేసు పెట్టిందని.. ఈ కేసును సాకుగా తీసుకుని తన పై 25వ తేదీ నుంచి రెక్కీ నిర్వహిస్తూ.. నవంబర్ 10వ తేదీ నుంచి ప్లాన్ చేసి నా ఇంట్లో 11వ తేదీ సాయంత్రం తనను అరెస్ట్ చేయడం ఓ కుట్ర అని కిరణ్ అభివర్ణించారు. తనను అరెస్ట్ చేయడానికి బలమైన కారణం లేకపోవడంతో తనకు ఫోన్ చేసి 41 ఏ నోటీస్ పై సంతకం పెట్టాలని పోలీసులు కోరగా ఇంటికి రమ్మని తాను తెలిపానని, హుటాహుటిన వారు పోలీసు బలగాలతో తనను ఓ ఉగ్రవాదిని అరెస్టు చేసినట్లు.. తిరుపతి నగరం చుట్టూ తిప్పి చివరికి నగిరి పోలీస్ స్టేషన్ కి




తీసుకెళ్లారని తెలియజేశారు..ఇది ఒక కోణం అయితే మరో కోణంలో వైసీపీలోకి తనను చేరాలని ఒత్తిడి తీసుకొచ్చారని, తాను ససేమీరా రానని హెచ్చరించారని.. తనను బ్లాక్ మెయిల్ చేసిన వైకాపా విధానాన్ని వెల్లడించారు. తన ప్రాణం పోయేవరకు పవన్ తోనే ఉంటానని ఆశాభావం వ్యక్తం చేశారు.. తన రెండు కొత్త ఐ ఫోన్లు కోర్టులో సబ్మిట్ చేయకుండా... ఎత్తుకెళ్లిన పోలీసులే తన ఫోన్ ఈ ఎం ఐ లను ఫైనాన్స్ కంపెనీ వారికి ( 2,40,000 విలువచేసే రెండు ఐఫోన్స్) ఇన్స్టాల్మెంట్లను చెల్లించాలని డిమాండ్ చేశారు. కిరణ్ ను ఓ ఉగ్రవాదిలా క్రియేట్ చేసి.. హైదరాబాద్ , బెంగళూర్ లలో తిరుగుతున్నట్లు వెతికి వెతికి... నగిరి, తిరుత్తణీ బైపాస్ లో పట్టినట్లు.. సిని పక్కీలో అరెస్టు చేసినట్లు... ఐపీసీ బదులు వైసిపి ప్లీనరీ కోర్టును ఫాలో అవుతున్నారని డా. హరిప్రసాద్ దుయ్యబట్టారు.. కిరణ్ ఐఫోన్ల లలో డెటాలంతా యూట్యూబ్ లో ఓపెన్ గా ఉన్నాయని , వాటిని రికార్డు చేసుకోవచ్చు కదా అని ఐఫోన్లను దొంగిలించటం దేనికని వారు ప్రశ్నించారు.

## తోట త్రిమూర్తులు భూకబ్జా వ్యవహారంపై జనసేన న్యాయ పోరాటం : వేగుళ్ళ లీలాకృష్ణ

**మండపేట ( జనస్వరం )** : గత పదిహేను రోజులుగా కాజులూరు మండలం, పల్లిపాలెం గ్రామంలో ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు కబ్జా చేసిన ప్రభుత్వ ల్యాండ్ సీలింగ్ భూమిపై చేసిన ఆరోపణలపై ఈరోజుకి మేము కట్టుబడి ఉన్నామని మండపేట నియోజకవర్గ జనసేనపార్టీ ఇంచార్జ్ వేగుళ్ళ లీలాకృష్ణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం హైదరాబాద్ జనసేనపార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఆయన మీడియా సమావేశం పెట్టి ఒక సెంటు భూమి ప్రభుత్వానిది ఉంటే వదిలేస్తామని చెప్పారన్నారు. కానీ ఆర్ డివో గారు పల్లిపాలెం గ్రామంలో 35.94 ఎకరాలు భూమి ప్రభుత్వానికి చెందిన భూమిగా ధ్రువీకరించారని చెప్పారు. త్రిమూర్తులు ఈరోజు వరకు దీనిపై సమాధానం చెప్పగాపోగా ప్రభుత్వానికి చెందిన భూమిని ఆక్రమించుకొని, డిసిసి బ్యాంకులో కోట్లాది రూపాయలు లోన్లు తీసుకొన్నారని ఆరోపించారు. ప్రభుత్వం మీ అధీనంలో ఉంది కదా, ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలో చేరుతారని విమర్శించారు. ఈ నెల 4వ తేదీన తోట త్రిమూర్తులు భూ కబ్జాపై న్యాయపరమైన పోరాటం చేస్తామని, పల్లెపాలం గ్రామం నుంచే యుద్ధ భేరి మోగిస్తామని ఆయన స్పష్టం చేశారు. జనసేనపార్టీ అర్హులైన పేదలకు ఆ భూములు పంచే వరకు పోరాటం చేస్తుందని తెలిపారు. పార్టీ హై కమాండ్ పూర్తిగా మాకు మద్దతుగా ఉందని అన్నారు. మీరు ఆ భూములు పేదలకు తిరిగి ఇస్తామంటే స్వయంగా మా పార్టీ పెద్దలు వస్తారు దానికి మీరు సిద్ధమేన అని ప్రశ్నించారు. పేద ప్రజలు భూములను ఆక్రమించుకొని గత 17 ఏళ్ళ నుండి నేటి వరకు ఏదైతే అనుభవిస్తున్నావో, బ్యాంక్ లోన్స్ తో అన్ని తిరిగి ప్రభుత్వానికి చెల్లించాలని డిమాండ్ చేశారు. తోట త్రిమూర్తులుపై ఆరోపణలు చేయడానికి కోకొల్లలుగా ఉన్నాయని విమర్శించారు. మరొక ఆరోపణ చేస్తూ కాకినాడ రామనయ్యా పేటలో 212 సర్వే నెంబరులో 5 ఎకరాల భూమిని ముత్త



మాణిక్యం అనే పేరు మీదున్న భూమిని ప్రభుత్వం గతంలో ల్యాండ్ అక్విజర్స్ చేస్తే దానిని ఈ ప్రభుత్వంలో పెద్దలతో కుమ్మక్కై ఆ భూమిని అక్రమించడానికి కోర్టులో తప్పుడు పిటిషన్లు వేస్తున్నారని అన్నారు. దానిపై కోర్టులో న్యాయపరమైన పోరాటం చేయడానికి మా అధిష్టానం నుంచి పూర్తి అనుమతి లభించిందని దానికి మేము సిద్దమవుతున్నామని స్పష్టం చేశారు. రామచంద్రపురం నియోజకవర్గం మంత్రివర్యులు చెల్లబోయిన వేణు గోపాలకృష్ణ మరియు పిల్లి సుభాష్ చంద్రబోస్ గారిని డిమాండ్ చేస్తూ నియోజకవర్గంలో 35.94 ఎకరాలు ప్రభుత్వ భూమిని త్రిమూర్తులు అక్రమించుకుంటే మీరు ఈరోజు వరకు దానిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు అని లీలాకృష్ణ ప్రశ్నించారు. రాబోయే మూడు రోజుల్లో దీనిపై మీరు చర్యలు తీసుకోకపోతే దీనికి పూర్తి బాధ్యత వహించి స్థానిక ప్రజలకు సమాధానం చెప్పాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఈ నెల 4వ తేదీన పల్లెపాలం గ్రామానికి వెళ్తున్నామని అక్కడ జరిగిన తప్పులు అన్ని రాష్ట్ర ప్రజలు తెలియజేసి, త్రిమూర్తులను దోషిగా ప్రజా కోర్టులో నిలబెట్టడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేస్తూ, 4వ తేదీ నుంచి మా యుద్ధం మొదలవుతుందని లీలాకృష్ణ స్పష్టం చేశారు.

## ఫుడ్ పాయిజన్ అయిన విద్యార్థినిలను హాస్పిటల్లో పరామర్శించిన అనంతపురం జనసేన నాయకులు




• విద్యార్థినీలకు మెరుగైన సౌకర్యం కల్పించాలని, విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

• శింగనమల కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ ను వెంటనే సస్పెండ్ చేయాలి

**శింగనమల, (జనస్వరం)** : శింగనమల మండల కేంద్రములోని కస్తూరిభాయి స్కూలు నందు ఫుడ్ పాయిజన్ గురై నదాదాపుగా 44 మంది విద్యార్థులు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నందు చాలా ఇబ్బంది పడుతున్న వారిని జనసేనపార్టీ నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు కుమ్మర నాగేంద్ర వారిని పరామర్శించారు. అనంతరం వారు మాట్లాడూతూ సాయంత్రము 4 గంటల నుండి విద్యార్థులు, కడుపునోప్పి, వాంతులు, విరేచనాలుతో ఇబ్బంది పడుతుంటే దాదాపుగా 8 గంటల పైన విద్యార్థులను స్కూలు HO హస్పిటల్ కు జాయిన్ చేయడము ఇంత నిర్లక్ష్యమా... కావున ఫుడ్ పాయిన్ కు కారణము అయిన వారిని తక్షణమే సస్పెండ్ చేయాలని చరవాణిలో జిల్లా DEO దృష్టికి తీసుకెళ్ళడము జరిగింది. ఆయన విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పడము జరిగింది.

## మత్స్యకారుల శాంతియుత ధర్నాకు 365 రోజులు

**నక్కపల్లి, (జనస్వరం)** : నక్కపల్లి మండలం, రాజయ్యపేట గ్రామంలో హెటిరో కంపెనీ బాధిత గ్రామాల మత్స్యకారుల శాంతీయుత ధర్నా 365 రోజులకు చేరుకున్న సందర్భంగా అఖిలపక్ష సమావేశ సభను నిర్వహించారు. ఈ శాంతియుత ధర్నాకి జనసేన పార్టీ సీనియర్ నాయకులు గెద్దం బుజ్జి, జనసేన రాష్ట్ర కార్యదర్శి బొడపాటి శివదత్, సి.పి.ఎమ్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎమ్.అప్పలరాజు ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా శివదత్ మాట్లాడుతూ 400 వ రోజు పూర్తయ్యే లోపు హెటిరో కంపెనీ యాజమాన్యం పైప్ లైన్లు పూర్తిగా తొలగించి భవిష్యత్తులో మరొకసారి ఇటువంటి లైన్ వెయ్యమని భరోసా కల్పించని యడల మత్స్యకారుల పోరాటానికి మద్దతుగా జనసేన పార్టీ ఆధ్వర్యంలో నక్కపల్లి నుంచి అనకాపల్లి వరకు భారీ పాదయాత్రతో జిల్లా కలెక్టరేట్ ను ముట్టడిస్తామని హెచ్చరిక జారీ చేసారు. PAC సభ్యులు కోన తాతారావు మాట్లాడుతూ మత్స్యకారులు పడుతున్న ఇబ్బందులు మీకు కనపడటం లేదా, జగన్ రెడ్డి మానస పుత్రికగా వున్న మీకు ఇంత చిన్న చూపు తగదు, తక్షణమే స్పందించక పోతే స్థానిక




నాయకులతో కలిసి భారీ ఉద్యమం చేపడతాం. రాష్ట్ర కార్యదర్శి అంగ ప్రశాంతి మాట్లాడుతూ చట్టపరంగా న్యాయశాఖ నుంచి కూడా ఒత్తిడి తీసుకువస్తాం.భీమిలి ఇంఛార్జి పంచకర్ల సందీప్ మాట్లాడుతూ మత్స్యకారులు కట్టిన నిరసన గోడే వైఎస్సార్సీపీ పార్టీ పతనానికి పునాది. విశాఖ నార్త్ ఇంఛార్జి ఉషా కిరణ్ మాట్లాడుతూ మత్స్యకారుల పోరాటం కోసం ఎంత దూరమైనా ఎన్ని సార్లు అయినా వస్తాం నిలబడతాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల లక్ష్మి, ముమ్మిని నాగమణి, కృష్ణయ్య, శ్రీను బాబు, మైలపల్లి నూకరాజు, కురందాసు అప్పలరాజు, పిక్కి స్వామి, బొంది గుర్రన్న, బాబుజి, రాజు బంగారి, అల్లాడ రమణ, పినపోలు సతీష్, గిరీష్, ఆనంద్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

---

న్యూస్ ( జనస్వరం ) : .ఎస్.పి గ్లోబల్ టీమ్ ఆధ్వర్యంలో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఎన్నారై జనసైనికులు అందరూ సంఘటితమై ఒక్క టీమ్ గా వెళ్ళాలి అనే ముఖ్య లక్ష్యంతో ఏర్పడినటువంటి “జె.ఎస్.పి గ్లోబల్ టీమ్ – ప్రపంచ ఎన్నారై కలయిక” లోగో ఆవిష్కరణ ది 2-12-22 శుక్రవారం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న వీరమహిళలచే ఘనంగా జరిగింది. జె.ఎస్.పి గ్లోబల్ టీమ్ లోగోను వీరమహిళలు లండన్ నుండి శ్రీమతి పద్మజ రామిశెట్టి, శ్రీమతి ప్రశాంతి తాడికొండ, మరియు శ్రీమతి శైలజ వీరంకి, సౌత్ కొరియా నుండి శ్రీమతి హిమశ్రీ పుట్టా, జర్మనీ నుండి పద్మజ వరికూటి మరియు ఇండియా నుండి శ్రీమతి రత్న పిల్లా తదితరులు ఆవిష్కరించడం జరిగింది.




## వేడుకలా జరిగిన 200వ రోజు పవనన్న ప్రజాబాట

**నెల్లూరు ( జనస్వరం )** : సిటీ నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్విరామంగా, నిరాటంకంగా జరుగుతున్న పవనన్న ప్రజాబాట 200వ రోజు కార్యక్రమం ఘనంగా జరిగింది. తొలుత నెల్లూరు నగరం బోసుబొమ్మ కూడలి వద్ద గుమిగూడిన జనసేన పార్టీ నాయకులు, శ్రేణులతో కలిసి కేతంరెడ్డి సర్వమత ప్రార్ధనలు జరిపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. బోసుబొమ్మ వద్ద నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహం లేకపోవడంతో ఆయన చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పుష్పాంజలి ఘటించిన అనంతరం ఆత్మకూరు బస్టాండ్ వైపు కదిలారు. ఆత్మకూరు బస్టాండ్ అండర్ బ్రిడ్జిలో ఎటువంటి వర్షం లేకపోయినా కూడా మోకాల్లోతు డ్రైనేజీ నీరు ఉండడంతో ఆ నీటిలోనే నాయకులు, కార్యకర్తలు నడిచి పొట్టిశ్రీరాములు విగ్రహం వద్దకు చేరుకుని విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. ఈ క్రమంలో ఆత్మకూరు బస్టాండ్ వద్ద వ్యాపారం నిర్వహించే పలువురు పూల వర్తకులు అభిమానంతో కేతంరెడ్డి వినోద్ రెడ్డి పై పూల వర్షం కురిపించారు. జనసేన పార్టీ వీరమహిళలు కేతంరెడ్డికి వీరతిలకం దిద్ది హారతులివ్వగా ఇదే ప్రాంతంలో ఆదిమజాతి నక్కలోళ్ళు, చిరు వ్యాపారులు తమ సమస్యలు ఏకరువు పెడుతూ వినతిపత్రం అందించారు. అనంతరం స్టోన్ హౌస్ పేట ప్రధాన వీధిలో కార్యకర్తల కోలాహలం, కేరింతల నడుమ కార్యక్రమాన్ని సాగించారు. డప్పుల కళాకారులు చప్పుళ్లతో ప్రజాబాటలో కొనసాగగా మధ్యలో స్వచ్ఛందంగా ఎదురైన నాయీబ్రాహ్మణులు మంగళవాయిద్యాలతో తమ సంఘీభావం తెలిపారు. జాలరి వలలతో ఎదురొచ్చిన మత్స్యకారులు తమ సమస్యలను ఏకరువు పెడుతూ పవన్ కళ్యాణ్ గారి దృష్టికి తీసుకెళ్లాలంటూ కేతంరెడ్డికి వినతిపత్రం అందించారు. దారి పొడవునా పలువురు స్టోన్ హౌస్ పేట వర్తకులు కేతంరెడ్డికి శాలువా, పూలమాలలతో స్వాగతం పలికారు. తడికల బజారు కూడలిలో ఎమ్మార్పీఎస్ నాయకులు పలువురు కేతంరెడ్డికి వినతిపత్రం అందించి పవన్ కళ్యాణ్ గారి దృష్టికి తీసుకెళ్లాల్సిందిగా కోరారు. జనసేన పార్టీ జిల్లా లీగల్ సెల్ ఆధ్వర్యంలో పలువురు న్యాయవాదులు తమ మద్దతును తెల్పుతూ సంఘీభావంగా కేతంరెడ్డిని సత్కరించారు. డప్పు కళాకారుల కోరిక మేరకు కేతంరెడ్డి ఈ కూడలిలో డప్పుని వాయించారు. రాజపుత్ర సింగ్ లు కేతంరెడ్డికి తల్వార్ ని బహుకరించి దానిని చేతపట్టాల్సిందిగా కోరగా కేతంరెడ్డి తల్వార్ చేతబట్టారు. జనసేన పార్టీ శ్రేణులు భారీ గజమాలతో కేతంరెడ్డిని సత్కరించిన అనంతరం కేతంరెడ్డి ప్రస్తుత వైసీపీ ప్రభుత్వ విధానాలను, ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ అసమర్థత, అవినీతిని తెల్పుతూ తడికలబజారు సెంటర్లో ప్రజలను, స్టోన్ హౌస్ పేట వర్తకులను ఉద్దేశించి ప్రసంగించారు. పవన్ కళ్యాణ్ గారిని రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన ఆవశ్యకతను తన ప్రసంగంలో తెల్పిన అనంతరం మీడియాతో మాట్లాడారు. కార్యక్రమాన్ని దిగ్విజయం చేసిన జనసేన శ్రేణులకు ధన్యవాదాలు తెల్పుతూ, పవనన్న ప్రజాబాట కార్యక్రమాన్ని అపూర్వంగా ఆదరిస్తున్న నెల్లూరు సిటీ నియోజకవర్గ ప్రజలకు అండగా నిలుస్తానని, ప్రజల ఆశీస్సులతో వచ్చే ఎన్నికల్లో గెలిచేది తామేనని, నెల్లూరు నగరాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తామని అన్నారు.



## ధర్మవరం నియోజకవర్గంలో జనసేన పార్టీ జెండాను ఎగుర వేస్తాం

**ధర్మవరం, (జనస్వరం)** : ధర్మవరం నియోజకవర్గంలో జనసేనపార్టీ జెండాను ఎగరవేస్తాం అని జనసేనపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన రెడ్డి పేర్కొన్నారు. సేవ్ ధర్మవరం కార్యక్రమాన్ని పట్టణంలోని ఆరవ వార్డు కేశవ నగర్ లో శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన రెడ్డి హాజరయ్యారు. చిలకం మధుసూదన రెడ్డికి వార్డు ప్రజలు అంగరంగ వైభవంగా స్వాగతం పలికారు. వారు ఇంటింటికి వెళ్లి గూండాలు రౌడీల నుండి ధర్మవరం పట్టణాన్ని మరియు నియోజకవర్గాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని కాపాడుకుందామంటూ మహిళలకు తెలిపారు. తెలుగుదేశం పార్టీకి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉన్న ధర్మవరం నియోజకవర్గంలో జనసేన పార్టీ జెండాను రానున్న ఎన్నికలలో కచ్చితంగా ఎగురవేస్తామని వారు తెలిపారు. ప్రజలందరూ ఒక్కసారి జనసేన పార్టీకి



తనకు అవకాశం ఇవ్వాలని వారు తెలిపారు. మహిళలు మిమ్మల్ని(చిలకం మధుసూదన రెడ్డిని) ఎమ్మెల్యేగా చూడాలంటూ చిలకం మధుసూదన రెడ్డిని కోరారు. కచ్చితంగా 2024 అసెంబ్లీ ఎన్నికలలో మీరు ఎమ్మెల్యే అవుతారని కచ్చితంగా మీకు ఓటు వేసి మిమ్మల్ని ఎమ్మెల్యేగా చేస్తామని మహిళలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు, ఆరవ వార్డు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కోవిడ్ సమయంలో మాస్కులు కుట్టిన మహిళలకు మూడేళ్లుగా బకాయిలు చెల్లించని వైసీపీ ప్రభుత్వం



**మదనపల్లి ( జనస్వరం )** : చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనిత ప్రెస్ మీట్ నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ కరోనా వైరస్ విజృంభించగా మాస్కులు లేనిదే బయటకు వచ్చే పరిస్థితి లేదు. అలాంటి పరిస్థితుల్లో ప్రజలకు మాస్కులు ధరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా మదనపల్లి మండల పరిధిలోని ఐదు మహిళా సంఘాలకు మాస్కులు కుట్టే బాధ్యతను అప్పగించింది. తమకు ఉపాధి దక్కిందన్న సంతోషంలో మహిళలంతా యుద్ధ ప్రాతిపదికన పెట్టుబడి పెట్టి మాస్కులు కుట్టే పని చేపట్టారు ఒక్కో మాస్కు మూడు రూపాయలతో కొంటామని డిఆర్డిఏ తరపున వీరికి అవకాశం కల్పించారు. మహిళలు సొంతంగా వస్త్రాన్ని తీసుకొచ్చి మాస్కులు కుట్టి అప్పగించారు. మదనపల్లి మండలంలో దాదాపు 3,40,000 మాస్కులకు పైగా తయారుచేసి మహిళా అప్పగించారు. వీటికి సంబంధించి బకాయిలు మాత్రం నేటికీ వారికి అందలేదు అందుకోసం అప్పటి ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిధిలోని మదనపల్లి డివిజన్లోని అన్ని మండలాల్లో దాదాపు 80 మందికి పైగా మహిళలు పనిచేశారు గుత్తేదారులు పెట్టిన పెట్టుబడి రాకపోగా వీరి వద్ద పనిచేసిన మహిళా దర్జీలకు కూలి చెల్లించేందుకు అప్పులు చేయాల్సి వచ్చిందన్నారు. పలువురికి అరకొర చెల్లించగా మిగిలినవారు ఘర్షణకు దిగుతున్నారు. దీంతో మహిళా సంఘాల్లో రుణాలు తీసుకొని చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడింది. మదనపల్లె కాకుండా ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని కుప్పం వీకోటలో పలు మహిళా సంఘాల్లోని దర్జీలకు ఇంతవరకు బకాయిలు అందలేదు మదనపల్లి మండలంలోని 30 లక్షల వరకు దుకాయిలు చెల్లించాల్సి ఉందన్నారు. కరోనా పని సమయంలో పనిచేసినందుకు మూడేళ్లుగా అధికారుల చుట్టూ ప్రదక్షిణాలు చేయడం తప్ప తమకు మిగిలింది ఏమీ లేదని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా స్పందించి ప్రభుత్వం మహిళలకు ఇవ్వాల్సిన పెట్టుబడిని చెల్లించాలని జనసేన పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

## పోలీసుల నిబంధాన్ని ఛేదించుకొని BC వసతి గృహ బాలికలని పరామర్శించిన జయరాం రెడ్డి

అనంతపురం ( జనస్వరం ) : పోలీసుల నిబంధాన్ని ఛేదించుకొని అనంతపురం జిల్లా జనసేన అధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి సింగనమల ప్రభుత్వ ఆసుపత్రి నందు చికిత్స పొందుతున్న BC వసతి గృహ బాలికలని పరామర్శించి... BC వసతి గృహాన్ని సందర్శించడం జరిగింది. అనంతపురం జిల్లా సింగనమల KGBV.... BC మహిళ వసతి గృహం నందు 250 మంది బాలికలు వసతి పొందుతున్నారు... ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించి సరైన ఆహారం అందించకపోవడం వలన వసతి గృహ బాలికలు ఫుడ్ పాయిజన్ కు గురి అయినారు... దాదాపుగా 160 మంది బాలికలు అస్వస్థకు గురి అయినారు. దాదాపు 60 మంది బాలికలను సింగనమల మరియు అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం BC లను ఉద్ధరిస్తున్నాం అని ప్రకటనలు చేస్తూ గొప్పలు చెప్పుకుంటూ పబ్బం గడుపుకొని కాలం వెళ్లబుచ్చుతోంది... క్షేత్రస్థాయిలో కనీసం సరైన వసతులు కల్పించడం లేదు ..... BC వసతిగృహాల్లో పిల్లలకు సరైన తిండి వసతులు కల్పించలేక పిల్లలు నానా ఇక్కట్లు పడుతున్నారు. మూడు రోజుల క్రితం గుత్తి పట్టణమునందు BC బాలుర వసతి గృహంలో ఎలుకలు కొరికి దాదాపు 15 మంది బాలురు ఆసుపత్రిపాలైనారు... ఈ సంఘటన మరొక ముందే సింగనమల BC బాలికల వసతి గృహంలో పిల్లలు అస్వస్థకు గురికావడం చాలా హేయమైన, ఘోరమైన చర్య తీవ్రంగా ఖండిస్తున్నాం. అనంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి విషయం తెలిసిన మరుక్షణమే పోలీసుల నిర్బంధాన్ని



ఛేదించుకొని సింగనమల ప్రభుత్వాసుపత్రిని మరియు బాలికల వసతగృహాన్ని సందర్శించి పిల్లల యోగక్షేమాలు తెలుసుకొని బాలికల పిల్లల తల్లిదండ్రులని పరామర్శించి జనసేన పార్టీ మీకు అండగా ఉంటుందని భరోసానివ్వడం జరిగింది. పోలీసుల నిర్బంధాన్ని ఛేదించుకొని సింగనమల ప్రభుత్వాసుపత్రికి వెళ్లి DMHO మరియు హాస్పటల్ సూపరిడెంట్ ని కలిసి పిల్లల యోగక్షేమాలు తెలుసుకోవడం జరిగింది. అనంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి, లీగల్ సెల్ అధ్యక్షులు మురళీకృష్ణ ,అనంతపురం నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, అనంతపురం జిల్లా కమిటీ సభ్యులు పురుషోత్తం రెడ్డి, జయమ్మ, మేదర వెంకటేశులు, దరాజ్ భాష, పవనిజం రాజు, భవాని నగర్ మంజునాథ్ మరియు సింగనమల నియోజకవర్గం జనసేన నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి వెళ్లి సింగనమల ప్రభుత్వాసుపత్రిని మరియు బాలికల వసతి గృహాన్ని సందర్శించడం జరిగింది.

## కుంటిమద్ది జయరాం రెడ్డి ఆధ్వర్యంలో.. ఇంటింటా జనసేన

అనంతపురం ( జనస్వరం ) : 13వ డివిజన్ రైల్వే ఫీడర్ రోడ్డు నందు క్రియాశీలక సభ్యులను కలిసి, వారి ఇంటికి వెళ్లి క్రియాశీలక సభ్యత్వ కిట్లు అందజేస్తూ, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఏ ఆశయ సాధన కోసమైతే జనసేన పార్టీని స్థాపించారో ఆ ఆశయాలను వివరిస్తూ ప్రజలతో మమేకమై స్థానిక సమస్యలు తెలుసుకొని జనసేన పార్టీ ఆవశ్యకతను తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు




లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి, వెంకటాద్రి నాయక్, నారాయణ నాయక్, హేమంత్ నాయక్, కళ్యాణ్, కర్ర, పురుషోత్తం నాయక్, రాజు, మహేష్ కుమార్, పోతురాజుల అశోక్, పబ్బిశెట్టి మంజునాథ్, ప్రవీణ్ కుమార్, వెంకటకృష్ణ, ప్రతాప్, జనసేన నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆత్మకూరులో పవనన్న ప్రజాబాట 32వ రోజు

ఆత్మకూరు ( జనస్వరం ) : పవన్ కళ్యాణ్ ను ముఖ్యమంత్రి చేయాలన్న దృఢ సంకల్పంతో, ప్రజల ఆశీర్వాదంతో కొనసాగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం 32వ రోజుకు చేరుకుంది. పవనన్న ప్రజాబాట కార్యక్రమంలో భాగంగా శనివారం ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని ఏ.సి.ఎస్.ఆర్. కాలనీ, వందూరుగుంట ప్రాంతాలలో పర్యటించి అక్కడి ప్రజల ఇబ్బందులను తెలుసుకొని జనసేన పార్టీ తరఫున తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆత్మకూరు నియోజకవర్గ ఇన్చార్జ్ నలిశెట్టి శ్రీధర్ భరోసా ఇవ్వడం జరిగింది. మున్సిపల్ పరిధిలో అనేక సమస్యలు ఉన్నాయని, ముఖ్యంగా డ్రైనేజీ సౌకర్యం, వీధి దీపాల వంటి కనీస సౌకర్యాలకు కూడా నోచుకోలేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఈ సందర్భంగా శ్రీధర్ తెలిపారు. సకల సౌకర్యాలతో, ఆత్మకూరు మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలంటే ప్రజలందరూ జనసేన పార్టీకి ఓటు వేసి పవన్ కళ్యాణ్ గారిని ముఖ్యమంత్రి చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు జనసేన పార్టీ నాయకులు వంశీ, చంద్ర, సురేంద్ర, నాగరాజు, భాను, పవన్, అనిల్, హరిబాబు, హజరత్, తదితరులు పాల్గొన్నారు.





“ఈ ప్రభుత్వాన్ని కూల్చేవరకు వదలను”- పవన్ కళ్యాణ్